SOME PAGES IN THE
ORIGINAL CONTAIN
FLAWS AND OTHER
DEFECTS WHICH
APPEAR ON THE FILM

**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

# COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

మనుమంచిభట్టు

అశ్వలక్షణసారము

రాజమండ్రి, 1929

Record no. 301

# Manumancibhattu

# Asvalakṣanasaramu

# Rajamandri 1929

Record no. 301

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

## Bibliographic Record Target

మనుమంచిభట్టు.

అశ్వలక్షణసారము / ఇది మనుమంచిభట్టు ప్రణీతము.- 2. కూర్పు.- రాజమండ్రి : కొండపల్లివీరవెంకయ్య, 1929.

(1), 72 p. :20 cm.

Record no. 301

Manumañcibhaṭṭu.

Aśvalakṣaṇasāramu / idi Manumancibhaṭṭu praṇītamu.- 2. kūrpu.- Rājamaṇḍri : Koṇḍapallivīravemkayya, 1929.

(1), 72 p. :20 cm.

Record no. 301

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

Bound with the Assistance of
Raja Ram Mohun Roy Library Foundation
Calcutta.

# అశ్వలక్షణసారము

ఇది

మనుమంచిభట్టు ప్రణీతము.

కృష్ణదేవరాయాంధ్రభాషా

నెం.

తేది............

హైదరాబాద్. ఆంధ్రప

పబ్లిషర్సు:

## కొండపల్లి వీరవెంకయ్య

బుక్ సెల్లరు, రాజమండ్రి.

రెండవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

1929.

[కాపీరైటు రిజిష్టర్డు]

[వెల 1—0—0.

# పీఠిక

భాషాభిమానులారా!

ఈగ్రంథరాజమును బహువ్యయప్రయాసలకోర్చి గౌతమీ పుస్తక భాండాగారము నందలి తాటియాకు పుస్తకమునుండి యెత్తి వ్రాసితిని. ఇద్దానిని భైరవాచార్య పుత్రుడగు మనుమంచిభట్టను నాతడు రచించియుండెను. ఈతడు గ్రంథములో నొకచోట దాను శాలిహోత్రుడుచే మున్ను రచింపబడినదాని నాంధ్రీకరించినట్లు జెప్పియున్నాడు. (చూ. ప్రథమాంకురము 2 పద్యము) ఈతడీగ్రంథమును సాళువకంపభూపాలునకు అంకితమొనంగెను. వీరికాలమును నిర్ణయించుటకు తగిన యాధారములు లభించుట లేదు. నాయల్పబుద్ధికి దోచినట్లుగ వివరణమును వ్రాసి స్ఫురింపలేదు. కొన్నిపద్యములు తప్పుబడి యుండునని దోచుచున్నది.

పాఠకులు నాప్రమాద జనితదోషముల మన్నించి పూర్వకవి శేఖరుడగు మనుమంచిభట్టుపై నాదరముంచి యభిమానింతురు గాక.

కాకినాడ,
8-17.

ఇట్లు,
మద్దూరి శ్రీరామమూర్తి.



శ్రీరస్తు.

# అశ్వలక్షణసారము

ప్రథమాంకురము.

శ్రీరమణీముఖపద్మ
స్మేరస్మితమధురసాను । సేవానిపుణో
దారభ్రమరవిహార
స్ఫారుడు కృతిపతికి నిత్య । సంపదలొసగున్.

ఉ. అనఘుడు శాలిహోత్రుడు హయంబులకున్ మునుజెప్పినట్టియా
యనుపమలక్షణంబులు వ । యఃపరిమాణము రోమజంబులన్
దెనుగున నెల్లవారలకు । దేటపడన్ రచియింతు సత్కవుల్
వినిగొనియాడ దానగుణ । విశ్రుత కన్నయమేదినీశ్వరా. 2

హయలక్షణవేత్తయగు శాలివాహనుడు మున్ముందుగా జెప్పిన అశ్వలక్షణములను, ఆయుఃపరిమాణమును గురించి తెలుగున సర్వజనులకు దెలియునట్లుగను- సత్కవీశ్వరులు గొనియాడునట్లుగను జెప్పెదను. అని కృతికర్తయగు మనుమంచి భట్టారకుడు జెప్పియున్నాడు. ఈగ్రంథము సాళువ కంపభూపాలున కంకిత మీయబడినది.

క. జలనిధిమథనావసరమున
జలజభవునిమేని పద్మ । జలకణములుగా

ద్దుల సంగమమున భావకు

వలె హయములు పుట్టె గన్న । వసుధాధీశా !

దేవదానవులు సురకొఱకై పాలసముద్రమును మందరపర్వత

ముచే తరుచుచున్నప్పుడు- బ్రహ్మదేవునియొక్క స్వేదబిందువులు గా

ద్దులతో గలసెను. అప్పుడు హయము ఉద్భవమందెను.

సీ. తొలుతదంతంబులు । తోచిన నొకనెల

నెలలురెండగునవి । * నెరసి నిగుడ

నడిమిదంతములుగా । నగ్నైన మూణ్ణెల్లు

యవి వెసగూడంగ । నైదు నెలలు

కడమదంతంబులు । వొడము నెన్మిదినెలల్

యవిగూడ తొమ్మిది । యయ్యె నెలలు

దశనంబు లారును । విశదమైనను నేడు

యేళ్లురెండగునవి । ఎర్రనైన

మొదటిరెండును బదిగూడ । మూడు యేండ్లు

నడిమి రెండును పదిగూడ । నాలుగేండ్లు

అవియు రెండును బదిగూడ । నైదు యేండ్లు

యరయహయములకు గన్నదండాధినాథ.

* బలసి నిగుడ అనిపాఠాంతరము. యవి లెస్సగుటయు

ను నైదునెలలు పా.

ముందరిదంతములు బొడసూపిన గుర్రముయొక్క ప్రాయ

మొగనెల-ఆముందరి రెండుదంతములును బలసినవై పొడవైనయెడ

ల రెండునెలలు గుర్రమగును. మధ్యదంతములు గాన్పించిన మూడు

మాసములు- అవి స్ఫుటమైన వైనచో నాల్గునెలలు మిగిలినదంద

ములు వచ్చిన గుర్రముయొక్క ప్రాయ మెనిమిదినెలలు. ఆరుదంత



ములు విశదములైయున్న యేడు నెలలగును. ఆదంతము లెర్రనయిన

రెండేండ్లు అన్ని పండ్లును గలియుట కయిదేండ్లుపట్టును.

కం. దంతముల తెలుపుచిత్త

స్ఫూర్తియు కన్నులమెఱుగు । జవసత్వముల్

సంతతమును దక్షతయును

కాంతియు నైదేండ్లఘోట । కంబునకలరున్. 5

దంతములు తెల్లనగుట- స్థిరచిత్తముకలుగుట- కన్నులలోని

మెఱుగతిశయించుట- బలము- పనిచేయునేర్పును శరీరమునందలి తేజ

స్సునుగల తురగముయొక్క వయస్సు అయిదు వత్సరములు.

కం. ఇది విచారించుటయును

విదితంబుగ నశ్వములకు । వినువ్యంజనముల్

మొదలుకొని వరుస జెప్పెద

సదమలగుణయూథ కన్న । జగతీనాథా ! 6

పైన చెప్పబడిన విషయముల నిరూపించుటయును, వ్యంజన

ముల క్రమంబును యొకటొకటిగా జెప్పెదను.

ఉ. నల్లనిరేఖ కృష్ణహారి । ణంబుసువర్ణవిభాతి శుక్లమున్

తెల్లని కాచగాజుపగిదిన్ జనుమక్షికయాగ యట్లుశో

భిల్లును శంఖచంద్రగతి । బెద్దయుగ్రంతలులూఖలంబగున్

బెల్లుగ నూడుటంబడుట । బేర్కొనతొమ్మిది వ్యంజనాలగున్. 7

చూడుము మూడవయాశ్వాసము. కృష్ణవ్యంజనము, శుక్లము

హారిణవ్యంజనము, మక్షిక, శంఖఉలూఖలము చలనవ్యంజనము, పతన

వ్యంజనము, కాంచవ్యంజనము.

కం. నెట్టున మొదలిరదంబులు

బుట్టిన నొకయేడునడిమి । పళ్ళురునొనరన్

బుట్టిన రెండేండ్లు బుతుద
బుట్టిన మూడేండ్లు యిట్లు । పరువడి నడచుఁ. 8

మొదలిరదనములు తోఁచినమొదల నొకసంవత్సరమును, మధ్యపండ్లు బుట్టిన రెండేండ్లును, వెనుకటి రెండుదంతములును బుట్టిన మూడేండ్లును యుండును.

గీ. ఈ నవవ్యంజనంబులు । యిట్లు నడువ
నెలమి యిరువది యేడేళ్ళు । యిందులోన
తొలుత నైదేండ్లుగూడ । తురగమునకు
సరయ ముప్పదిరెండేండ్లు । నాయువయ్యె. 9

పైన చెప్పబడిన తొమ్మిదివ్యంజనములును గడచుటకు యిరువదియేడు వత్సరములగును. ఆయిరువదేడు వత్సరములును బాల్యమైదేడులును కలసి గుర్రమునకు ముప్పదిరెండు వత్సరములు పూర్ణాయువయ్యెను.

10. గ్రంథపాతము యితరప్రతులలోనున్నదేమో తెలియదు.

క. ఉరమున నుపరంధ్రంబుల
శిరసున రంధ్రంబులందు । జెలువుగ రెండే
సరయగ కుదుటను మూతిని
బరువడి యొకటొకటియున్న । పదిధృవులయ్యెఁ. 11

సులభసాధ్యము. గుర్రమునకు తప్పక పదిసుళ్లుండవలయును.

కం. ధృవులుపది యశ్వజాతికి
నవితక్కువయైన తురగ । మల్పాయువగుఁ
నవరించు పతికరిష్టము
నవరించరు గాన బుధులు । నహింపరుగా. 12

ధృవులు పది యుండవలయును. పదికంటె తక్కువయైనయెడల నాయశ్వము అల్పజీవియగును. ఇంతియేగాక ఆగుర్రముయొక్క



యజమానునకు గూడ కీడుగల్గును. అందువలన హయశాస్త్రవేదులెవ్వరును యట్టిగుర్రమును కొనరు.

క. మస్తకహీనము బహుదుర
వస్థంబడి జచు నైదు । వర్షంబులలో
స్వస్తపడిని నిలిచెనేనియు
మస్తకమును దుంచు పతిని । మర్త్యులచేతఁ. 13

ఛిన్నమస్తకము (తల) గలిగియున్న గుర్రము పెక్కుచిక్కులకు లోనై యైదువత్సరములలోపలనె మరణించును. అట్లు మరణింపకున్న నాహయము తన్ను పాలించువానియొక్క మస్తకమును రిపులచే దుంపఁజేయును.

చం. స్థిరముగ రోచమానమును । దేవమణిం దగ గూడియున్న యా
తురగము పూర్వభాగగత । దోషములన్నియు దుంచునట్టివాఁ
డరణినయట్లు మేఘవిక । పశ్చిమభాగము దోషరాసులఁ
బారిబారి దుంచు మాడ్కి మరి । భావరకద్పున దక్కనన్నిటఁ. 14

మెడమీదనుండునట్టి జూలునందు సుడియును దేవమణియను సుడియును గల తురంగము యితరదోషములను బోకార్చి శుభంబుల నొసంగును.

క. చుంచున కేశాంతంబుల
నంచితముగ నెలవులందు । నావర్తములఁ
మెంచ ధరదాల్చు హయములు
పంచాయుధ జనకశుభము । పతికొనరించుఁ. 15

ముట్టెయందును, కేశాంతమునందును, నెలవుయందును, (నోటికిరుప్రక్కలనుండు మూలలందును) సుళ్ళుగలిగిన హయము తన్ను పరిపాలించు యజమానునకు శుభమునిచ్చును.

క. బాహువులను సుళ్ళుగలిగిన
బాహావర్తంబులనగ । బ్రభులకు నెప్పుడున్
బాహులనుదోడుగు దోడవులు
యాహవమున జయమునొసగు । నరిబలభేదీ. 16

ముందరకాళ్ళ సుళ్ళుగలిగియున్న తురగము బాహావర్తతురంగమనబడును. దానిని పాలించు యధికారి యుద్ధములందు జయలక్ష్మిచే వరింపబడును.

సీ. ఇప్పుడు జెప్పిన । ముప్పదిరెంటిలో
నుత్తమావర్తంబు । నుండునెడల
నిటలతటంబున । నిశ్రేణి త్రేతాగ్ని
బాతురంతికము వి । ఖ్యాతిమెఱయ

*    *    *    *    *

రోచమానంబుగదియంగ । రోమజముల
చాలుగుఱ్ఱమునకుగల్గి । చాలమేలు
తొలుత పదిసుళ్ళుకూడంగ । నలుబదేను
మేలుచాతుర్యభోజ ల । క్ష్మీతనూజ. 17

సీ ముందరికాళ్లను । మోకాళ్ళుజంఘల
విడిపట్లమణుగుల । మడుగులందు
తొలగులబిరుదున । తొడలందునగుల
నటక్రిందిపిక్కల । యండములను
కాశదేశంబున । గుదమునప్రిక్కల
బొడ్డున వీపున । బొమలమీద
కుత్తుకకన్నుల । కొలకులరెప్పల
కర్ణమూలములను । కటములందు



దండమున ముక్కుజమరుల । క్రిందిపెదవి
జెక్కులను మూతిమీదను । జెవులతుదల
కన్నుగవనాసికమునకు । గలిగియొనర
చున్నసుళ్లొప్పు నిన్నియు । గన్నభూప.

ముందరికాళ్ళయందునను, మోకాళ్ళయందునను-జంఘలుకలియుచోట్లను మణుగులందును పిఱుదునందునను, తొడలయందునను అడుగులయందును పిక్కలయందును అండములయందును యోనిదేశమునను బొడ్డునను వీపుమీదను కనుబొమలమీదను కనుకొలకులందును రెప్పలందును చెవిమూలములందు గండభాగమునందును సుళ్ళుండదగు సులభసాధ్యము.

క. కకుదంబున హల్లకమున
ద్రికమునసందులను సుళ్ళు । దిరమైయున్నన్
బ్రికటితదోషం బగునిది
నకులాదుల మతముదండ । నాయకతిలకా. 19

మూపుమీదను హల్లకమునను గుదస్థానమునందును చంకలయందును సుళ్ళుగలిగిన వాజి దోషయుతమగును.

గీ. జలజకులిశకలశ । చామరతోమర
చక్రముసలముకుర । శంఖచంద్ర
మణిసితానఖడ్గ । మచ్ఛాంకుశాదులు
గతులబొల్లుమేలు । గన్ననృపతి. 20

పద్మము కులిశము చెంబు చామరము తోమరము చక్రము ముసలము రోకలి ముకురము (మొగ్గ) శంఖము చంద్రుడు మణి ఖడ్గము అంకుశమమున్నగువానివలె నుండు తెల్లనిబొల్లియుండుట మంచిది.

గీ. శూలపాశనిగళ । నీలపీతారుణ
గతులబొల్లుగీడు । గడిమదలను
క్రిందిపెదవి జమర । రుజలందునెడతెగి
యున్నపుండ్రరేఖ । యొప్పదండ్రు. 21

శూలము పాశము నిగళము (శృంఖలు-అరదండములు.) నీరివన్నె పచ్చనివన్నెగల బొల్లులుండరాదు. అందువలన కీడుసంభవించును. తలయందును క్రిందిపెదవియందును ముక్కుజెమరలందును బొల్లియుండరాదు.

సీ. దంతాధికంబును । దంతకనమును హీ
రాళియైనను విక । రాళియైన
బిల్లికన్నులునేక । పింగళియును నొంటి
బీజంబులెమ్మను । బిల్లిచెవియు
దినమునబుట్టిన । గవయుద్భవిల్లిన
జనుబొట్టుకరగుత్తి । మునకునున్న
కృష్ణతాలువలు ని । క్కిలియైన గొరిజలు
నల్లనై కడు పెల్ల । వెల్లనైన
* * * * * *
అట్టిహయముల సాలల । గట్టజనదు
మల్లయామాత్య పుత్రి నిర్మలచరిత్రి
అహితహృద్భల్ల రాయసా । హ త్తిమల్ల. 22

ఎక్కువదంతములు తక్కువదంతములు గలిగిన గుర్రమును కరాళివికరాళిని (వీనియర్థముముందు వివరరింపబడును.) పిల్లిగండ్లు కలదియు యేకపింగళి (ఒకకన్నుదృష్టి) ఒకబీజముకలది పిల్లిచెవులు రెండుపిల్లల నీను గుర్రము నల్లని తాలువలుకలది- పెద్దపెద్దగిట్టలు గలది- మున్నగు దోషంబులుగల గుర్రములను పెంచకూడదు.



కరాళి=భయంకరమైనది.
వికరాళి=భయంకరమైనదానికి వ్యతిరేకము.

గీ. మూడుకాళ్లునుగల్గిన । ముసలియొక్క
పాదమునిలుపైన నదివిష । పాదియండ్రు
సన్నమగుచున్న దోషంబు । లెన్నియైన
నుదుట బొల్లుంట మేలున । మ్మదితహృదయ.

మూడుగాళ్ళను తెలుపైన బొల్లియుండి నాలుగవపాదము నలుపైనయెడల నాగుర్రము విషపాదియగును. కాళ్ళు సన్నమైన యెడల దోషముల నన్నిటినేని బోకార్చును.

క. మెఱుగారికాన్రిలు మేనును
సరివిర్సిన తమ్మిమూడ్కి । నెమ్మొగమున గ్రొ
మ్మెరుగుల దెగడెడి కన్నులు
సరివాలము గలుగు హయులు । నివి యోగ్యంబుల్. 24

మెఱుగెక్కియున్న శరీరమును, సగము విడిచిన పద్మమువలె నుండు నెమ్మొగమును, కాంతివంతములైన కన్నులును చక్కనివాలమును గలహయములు శుభము చేకూర్చును.

క. ఛాయావిహీనమైనను
వాయసఖరగృధ్రముఖ్య । స్వరమైనను ద్వై
న్యాయపదగదితవదనము చి
రాయువు గలుగవని వీడు । మట్టి హయంబుల్. 25

కాంతి విహీనమైనను కాకి- గాడిద- గుడ్లగూబ మొదలగువాని స్వరముబోలిన స్వరముగల తురంగములు చిరాయువులుగ నుండవని పెద్దలమతము.

క. పరగినమొగమును నాలుగు
చరణంబులు తెలుపుగలుగ । జయమొసగునరే

శ్వరునకు నత్తురగంబిల
ఖరకరనిభ తేజపంచ । కల్యాణియగున్. 26

నాలుగుకాళ్ళను తెలుపుగలిగియున్న హయము పంచకల్యాణియనందగును. అయ్యది రౌతునకు సర్వదాజయము గలిగించును.

క. నాలుగుకాళ్లుం గొనచెవి
వాలమువదనము విశాల । వక్షము తెలుపౌ
శాలినది యష్టమంగళి
నేలినపతియేలు ధరణి । నేలినపతులన్. 27

నాలుగుకాళ్లును- చెవులయొక్క కొనలును- తోకయును ముఖమును విశాలమైన వక్షస్థలమును తెల్లనిపైయున్నయెడల నాగుర్రమును యష్టమంగళియందురు. ఆగుర్రమును పాలించువాడు ధరణీపతుల నేలును.

క. హేషారవంబు గజగళ
ఘోషానకపయోధి । ఘోషణభేరీ
ఘోషణధిక్కరి బృంహిత
ఘోషణగతి నుండవలయు । ఘోటకములకున్. 28

గుర్రములయొక్క ధ్వనినిగూర్చి చెప్పుచున్నాడు. సులభసాధ్యము.

క. తొల్లిశతాయువు హరులకు
ఎల్లను దుర్జనులమోవ । నేహ్యంబనితా
రొల్లకముప్పది రెండే
ళ్లల్లన తురగములువడసె । నమరులచేతన్. 29

పూర్వము బ్రహ్మ- గుర్రములు దుర్జనులగువారిని గూడ మోయుచుండుట జూచి విచారపడి వాని యాయుఃప్రమాణమును ముప్పదిరెండుసంవత్సరములుగా నేర్పరచెను.



క. వన్నెసుధాధవళంబై
చెన్నారగ నల్లనైన । చెవికల్గినయా
సన్నతతురగము యీభువి
గన్నెయధరణీశనామ । కర్ణాంకమగున్. 30

తెల్లనిశరీరముగలదై నల్లనైనటువంటి చెవిగలిగిన యశ్వమును కర్ణాంకమందురు.

చ. హరియని యర్కబింబునిశు । కాంగుని గొంగునిగొంగుపాణినా
తరగణికత్తలాని ప్రమ । దంబుననెక్కెడిచోట భూపతుల్
సురపతి కృష్ణవహ్నిశివ । సూర్యపితామహవాయుసోములన్
వరుసదలంచి మ్రొక్కినది । వారకదైవత కోటిగావుతన్. 31

హరి, అర్కబింబము, శుకాంగు- కొంగ గొంగుపాణి తరగిణి కత్తలాని ఈపేర్లు గలిగిన గుర్రముల నెక్కునప్పుడు ఇంద్రుని కృష్ణుని అగ్నిని- శివుని సూర్యుని బ్రహ్మను వాయు, చంద్రుని దలచి వారికి నమస్కరించి ఎక్కవలయును.

క. నీలిని నలగని శోణిని
నీలోత్పలహయముబన్ని । నృపులెక్కినచో
మేలుగనదియును త్వష్ట్రిల
కీలినివాయువుదలంప । గెలుపగుభోరన్. 32

నీలి నలగ శోణి నీలోత్పలము ఈనాలుగుపేర్లుగల గుర్రములు నెక్కునప్పుడు అగ్నిని వాయుదేవుని దలంచికొనిన శుభము చేకూరును.

క. చతురమగు నొసలనాలుగు
వితతముగా నశ్వములకు । పెలసినధృవులన్
మతిదలంప మేలునిచ్చును
పదునాలుగుదేశములకు । బట్టముగట్టున్. 33

గుర్రముయొక్క నొసటను చతురాకారముగ నాలుగుధృవ్రులున్నయెడల నాగుర్రము తన్నేలినవానిని పదునాలుగుదేశములకు పట్టభద్రుని చేయును.

క. పట్టముక్రియఫాలంబున
వెట్టణముసుళ్ళుమూడు । నేర్పడియున్నన్
గట్టుము హాయమును శాలను
సృష్టికిపతియతఁడుసువ్వె । స్థిరమతిదలపన్. 34

పటశావలె నుదిటిపై మూడుసుళ్లుగలిగిన యా తురగమును శాలలోనికిఁ జేర్చుము. ఆగుర్రము నేలినవాఁడు బ్రహ్మతో సమానుఁడగును.

క. ఒండొంటి మీద దోంతిని
రెండునమూడైనధృవ్రులు । రుజలైయున్నన్
గండతనిజముగ నిలువుము
భండనమున నశ్వమిచ్చు । బతికిజయములన్. 35

సులభసాధ్యము.

క. నిటలమున దోంతివలనయు
పటుతరముగ సుళ్ళుమూడు । ప్రభవించినచో
నిటలాక్షు డడ్డగించిన
చటులతననిలోనవైరి । శిరమునుద్రుంచున్. 36

సులభసాధ్యము.

క. మిక్కిలిదోరణములక్రియ
జక్కగరోమజయములశ్వ । సంఘమునుదుటన్
నిక్కముగల్గిన శుభమా
ఎక్కము రణరంగభీమ । యెంతయు బ్రీతిన్. 37



అధికముగా సుళ్లుదోరణమువలె నున్నయెడల శుభదాయకమగును-దానిని యధిరోహించు యజమానునకు శుభముచేకూరును.

క. తురగం నొసలిమీదను
వీక్షింపగరెండుధృవ్రులు । ప్రభునకుశుభమా
నరనుతవిలువగవలయును
ధరణీశ్వరకాంతనృపతి । దానవినోదీ. 38

గుర్రముయొక్క నొసటను రెండుధృవ్రులుగలిగినయెడల తన్నేలినవానికిశుభము చేకూర్చును.

క. కుత్తుకసుడిగల తురగము
చిత్తజనిభుడైననేమి । సిద్ధముదలపన్
ఉత్తమపురుషులు విలువరు
నిత్తంత్యంబునుజూడజముని । నిలయము కేగున్. 39

సులభసాధ్యము. కుత్తుకమీద సుడియుండరాదు.

క. ఉభయగళములకు నెల్లను
నభిముఖముగ ధృవ్రులుగల్గు । నశ్వమువిలువన్
శుభమగుకంఠాభరణము
ప్రభుసుతభీమాంబపుత్రి । పరమపవిత్రా. 40

గళమునకు రెండుప్రక్కలనుగాని యెదుటనుగాని సుళ్ళుగలతురగము కొనవలయు. అట్టిగుర్రము శుభముచేయు.

క. మేలుగ గళంబుక్రిందను
నాలుగుయంగుళముల రెట్టి । నగు సుడియున్నన్
యేలుమది దేవమణియని
బాలార్కసమానతేజ । బంధునిధానా. 41

సులభసాద్యము. గళముక్రింద ఎనిమిదంగుళములకు క్రింద సుడియున్న యది దేవమణియను సుడియగును దానినేలవలయును.

క. దేవమణి క్రిందసుడియును
భావింపఁగ రోచమాన మగునని ధాత్రిన్
భావజసన్నిభ విలువుము
భూవనితాప్రియుఁడ కన్న భూపలలామా! 42

దేవమణి క్రిందగానున్న సుడిని రోచమానమందురు. అట్టిగుఱ్ఱమును భద్రాయము. తప్పక కొనవలయును.

గీ. రోచమానంబు క్రిందని రూఢమగుచు
నమరసుడి జెర్రిప్రాకిన నట్టిరేఖ
పేరుహారికిజూడ ధారుణిలోశత
పాదియనిరి యశ్వ భావవిదులు. 43

రోచమానము క్రింద జెర్రివలె గొన్నిటిసుడి యుండును. అట్టిగుఱ్ఱమును శతపదియందురు.

క. బాహులవక్షస్థలముల
నూహింపగ ధృవులుగలుగ నుచితము విలువన్
ఆహవభీముడపాత్రత
దేహీజనకల్ప భోజ దినకరతేజా. 44

ముందరి కాళ్ళమీదను వక్షస్థలంబునను ధృవులుగలిగియున్న యశ్వమును గొనవచ్చును.

సీ. త్రికమున వీపున కకుదాంగకములను
భృకుటిపై నాసాగ్ర పుటముమీద
హృదయమునను నాభి యుదరముకుత్తుక
చెక్కునముక్కున ప్రక్కలందు
గుదమునవిత్తుల కోశముమెడలపై
నేత్రాలనాలుగు గోత్రములను



మస్తకమధ్యను మానుగాకటములన్
నేకవింశతి ధృవు లెరుగజనులు
యిట్టిదోషంపుహయములు గట్టదగదు
గట్టినంతనె చెట్టలు బుట్టుచుండు
బుధజనస్తోత్రసద్గుణ పూర్ణగాత్ర
వంశకులదీప శ్రీకన్న వసుమతీశ. 45

కం. అవయవములందు నెడలక
శ్రీవులుండగ వలయుమరియు తురగంబులకున్
దివిరియొండొంటి వెడలక
సువిచారుడనామతంబు సుభగమనోజా. 46

గుఱ్ఱముయొక్క యవయవములందు తప్పక సుడియుండవలయును. ఆసుళ్ళువిచ్ఛిన్నముగాక యుండవలయును. ఒక్కొకసుడి రెండవదానిని తాకి దానిని వికలమగునట్లు చేయకుండవలయును. అని మనుమంచిభట్టు తనయభిప్రాయము జెప్పెను.

క. మిక్కిలి నశుభములైనను
దక్కువ శుభధృవులుగల్గ దగదెక్కంగా
ఎక్కుమురుజులకు శుభములు
మిక్కిలి గలుగంగజూచి మృగపతిశౌర్యా. 47

అశుభసూచికంబులగు సుళ్ళధికముగను శుభసూచికంబులగు సుళ్ళు స్వల్పముగనుయున్న యశ్వమును గొనదగదు. శుభసూచకములధికముగానున్న పరిశీలించి దాని నెక్కవలయును.

క. కలియుగమున తురగములకు
సలలితముగ బాహుయుగము సన్నములైనన్
బిలువుము తురగముశుభమని
యిలతలమున కొంకణపతి యిభరిపుశౌర్యా. 40

గుర్రమునకు ముందటి కాళ్లు సన్నములై యుండుట మేలు.

క. వాలంబు బాహుజంఘల
మేలుగ కంఠాననంబు । మేదినిమీఁదన్
ఫాలముకర్ణము మెడయును
జాలగ దీర్ఘంబులైన । జవమానియగున్. 40

తోఁకయు కాళ్లును-జంఘలును-కంఠము—ముఖము చెవులు మెడయును మిక్కిలి పొడవైనయాతురగము మిక్కిలి జవసత్వముగలది యగును.

క. బాహులు జంఘలు మధ్యము
వాహనపతి నెరుగుముఖము । వాలము జెవులున్
నూహింప కురుచలైనను
ఆహవభీముండ సత్వ । మధికము సుమ్మా. 50

కాళ్లును జంఘలును మధ్యభాగము (కటిప్రదేశము) ముఖము తోఁకయు జెవులును కురుచలైయున్న యశ్వము వేగముగా పోవునది గాకున్నను బలముకలది యగును.

క. ముష్కములు కురుచలై కడు
శుష్కంబులునైన జూచి । సుజనుడవిలువన్
నిష్కముల లెక్కసేయక
దుష్కరములబొందడెంత । దూరంబైనన్. 51

ముష్కములు (వృషణములు) కురుచగలిగి ఎండిపోయినట్లున్న యెడల రూప్యములు ఖర్చు పడునని లెక్కసేయక తప్పక గొనవలయును. ఎంతధనము వెచ్చించినను నష్టములేదు.

క. పలువరుస నేడు దంతాలు
కలిగిన జవసత్వహీన । కాంతివిహీనన్



విలువరుపతులకు నెక్కఁడ
కులజలనిధిపూర్ణసోమ । గుణరత్ననిధీ. 52

ఏడు దంతములు గలదానిని బలము జవము లేనిదానిని కాంతిలేనిదానిని భూపతులెక్కఁగూడదు. దానినిఁ గొనరు.

కం. బలువైకొలఁది వెన్నను
వలుదగు మధ్యంబు నిడుద । వాలము నైనన్
వెలయగ వటువైనను
గలుగు యెడ గుర్రములను । గట్టుము సాలన్. 53

బలమైనట్టియు కురుచయైనట్టియు వీపును- బలముగలిగి లావైన మధ్యమును- పొడుగుపాటి తోఁకయు- గలిగినటువంటి గుర్రమును సాలయందు గట్టియుంచుము.

కం. బడపంబో లేడిరూపము
కడుగుర్రముపతుల కెక్క । కడుయోగ్యముదా
కడునర్థి విలువవలయును
కలియుగమున సిరియునొసగు । కన్ననృపాలా! 64

ఆడుగుర్రము ముఖము వలెనున్న మొగగుర్రము శుభదాయకము తప్పక విలువవలయును.

కం. వదనంబును భ్రూలంఘ్రిలు
విదితంబుగ దెల్లనైన । విలువు ముహాయమున్
కదనమున నెక్కనతనికి
నెదురారిపు ఘోటకము । నేనుగు ఘటముల్ 55

ముఖమును- అంఘ్రిలును- భ్రూయుగమును దెలుపైయున్న యశ్వమును గొనుము. దానినెక్కినవానికి శత్రుసేనలోని గుర్రములు యేనుగులు సులభసాధ్యములు.

కం. భూపాలయపరగాత్రము
నేపారగ దెల్లనైన । నెక్కుము హయముం
యేపైవిలువగ వలయును
యేపొందుం లచ్చిమిగుల । వినయగుణాఢ్యా. 56

కంఠముయొక్క క్రిందిభాగముగాని మీదిభాగముగాని దెల్లనైన గుర్రమును నధిరోహించుము. అట్టిహయమును గొనినవాని గృహంబును నైశ్వర్యములు సర్వదా నిలచియుండును.

గీ. నొసలజుక్కలేక । శశికాంతి నొకకాల
మూడుకాళ్లుగలుగు । మొసలియండ్రు
దీనివిఱువవలదు । మానవులకు
వంశదీప కన్న । వసుమతీశ. 57

నొసటిమీద తెల్లని మచ్చలేకను మూడుకాళ్లును తెలుపుండి యొకకాలను తెలుపులేకున్న నాయశ్వముకు మొసలియందురు. దానిని గొనవలదు.

క. వలపలికాళ్ళను రెండును
వెలయగ సితవర్ణమైన । విలువుముహయముం
సలలితవామాంగంబులు
వెలయగ దెలుపైన గాదు । విమలవిచారా. 58

వలపలికాళ్ళు రెండును తెల్లనివైనయెడల నాహయమును తప్పక గొనుము. ఎడమభాగము తెల్లనైన నాహయంబులను గొనవలదు.

కం. పాదములు మూడుగడగిన
భేదంపక మొసలియండ్రు । పెద్దలుహయమున్
మేదినిలో జూడగ నొక
పాదంబడి గడగవిషమ । పాదిదియయ్యెన్. 59



మూడు పాదములు తెలుపై యొకపాదము నలుపైన మొసలియండ్రు. అటుగాక మూడునలుపై యొకటితెలుపైన నదివిషపాదియని పిలువబడును.

క॥ ఎక్కగ జనదమ్మొసలిని
నిక్కంబుగ విషమపాది । నిందితమయ్యెన్
ఎక్కుము నుదుటనుహయమునకు
చక్కగ బొల్లుండెనేని । సౌజన్యనిధీ. 60

ఆమొసలి యని పిలువబడు తురంగమును యెక్క బోవకుము. అది విషపాదియగుటచే నింద్యము. నుదుటను చక్కనిబొల్లియున్న యశ్వము నెక్కుము.

క. పట్టరు గోడిగ నేక్రియ
సృష్టిశ్వర వెనుకపడము । సితమైయున్నన్
నెట్టనమూత్రము విడినను
బుట్టవు దోషంబులండ్రు । బొల్లరిలేమిన్. 61

గుర్రము యొక్క పృష్ఠభాగము వెల్లనైయున్న యెడల నాగుర్రమును గొనరు. అధికముగ మూత్రమును విడుచు హయమును కూడ దోషము కలుగునని తలంచి గొనసాహసింపరు.

క. పురఃపార్శ్వమునకు ముందట
సరసిజరిపువర్ణమైన । చరణముగలుగన్
స్థిరమతి విలువగవలయును
యురుదుగమూత్రంబు దాకి । యురుగుంబుజులన్. 62

మగగుర్రమునకు ముందటి భాగము సూర్యునియొక్క వర్ణమైనచో బుద్ధిమంతులు దాటి పోనీయరు. తప్పక స్థిరచిత్తముతో గొందురు.

క. శ్రీజన్మసదనరాజ
ద్రాజితయసమానవయన । రాజీవునకున్
రాజులకు దుగ్ధవారధి
రాజునకున్ గుమారకంప । రాజన కెలమిన్. 63

షష్ఠ్యంతములలో నిదిగావచ్చును. పెక్కులగు మాతృకలలో నీపద్యము గానరాదు.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన హయలక్షణవిలాసంబను కృతికి కథాపిధానం బెట్టిదనిన నశ్వప్రశంసయు నావర్తలక్షణంబును దశాక్షేత్రవిభాగంబును ప్రావేశ ప్రమాణంబును వయోజ్ఞానంబును వర్ణలక్షణంబును ఛాయాలక్షణంబును గంధలక్షణంబును గతిలక్షణంబును సర్వలక్షణంబును పుండ్రలక్షణంబును సామాన్యదోష మహాదోష దోషతత్ప్రకారంబును నుత్తమాశ్వలక్షణంబును విహీనలక్షణంబును చికిత్సయు లవణవిధియు ఉదకవిధియు గడ్డికపణప్రకారంబును క్రమంబున జెప్పెదనందు నశ్వప్రశంస యెట్టిదనిన. 64

అశ్వములకు సంబంధించిన వివిధములగు లక్షణముల జెప్పెదనని సూచించినాడు. సులభసాధ్యము.

ఉ. అంబుధివేష్టితావనియు । తాజి జయంబు మహాయశఃప్రతా
పంబును నిత్యలక్ష్మియు నపారసుఖంబుల నొందునందు ధ
ర్మంబును వైభవోదయ సమగ్రముదంబులుగల్గి యొప్పువా
హంబులు చాలగల్గు వసుధాధిపుడెప్పుడు నింద్రతుల్యుడై. 65

గుర్రములధికముగా నేభూపాలునియొద్దనుండునో యాభూపాలుడు చతుస్సముద్ర ముద్రితధరావలయంబు పరిపాలించుచు యశస్సాంద్రుడై-లక్ష్మీయుతుడై సర్వసౌఖ్యంబుల నొందుచు నధిక వైభవము గలవాడగును.



చ. అరయగ సర్వలక్షణ సమంచితమైన తురంగరత్నమే
నరుని గృహంబునందొక దినంబునను దగురీతి నుండునా
పరమ పవిత్రగేహమున । ఛాయకనిల్చు రమావధూటి శ్రీ
ధరుని యురస్థలింబలె ముదంబెసలార ప్రసన్నచిత్తయై. 66

సర్వశుభలక్షణములను గల్గిన గుఱ్ఱమే మానవునియింట నొక దినంబు యున్నను-యామానవునకు యధికంబులగు ధనంబులు లభించి-స్థిరమై నిలిచియుండును.

మ. జవసత్త్వాన్విత వైభవావళులచే । సంపూర్ణమైయుండునే
యవనీపాలున్ సైన్యమాతని సము । ద్యత్కీర్తి బెంపారియున్
నవపర్యంత వసుంధరావలయమున్ । మానంబుతో నేలు శా
త్రవ * * * * *

గ్రంథపాతముచే గడమపాదము నశించినది. అర్థముస్ఫురించుటలేదు.

చ. * * * * * *
త్రివధరణీధరేశ్వరుని । దానముపాలిటి లచ్చియైమహో
త్సవములుగ దగూర్చు రణధామములో మహారాజకోటికిన్
శివశిపఘోటకంబులు విచిత్రపు దూతిక లే తలంపగన్. 68

గ్రంథపాతము పైపద్యముతో గలిపి పెక్కుమాతృకలందు గలదు.

చ. దూరము బోవునప్పుడును । దుర్దమశత్రునృపాలసైన్యముల్
బోరున గెల్చుచున్నపుడు । బొంకముతో మృగయావినోదవి
ద్యారతి దేలునప్పుడు నరాధిప కోటికి వాజులట్లు బెం
పారజయాది కారణము । లారసిచూడగ గల్గనేర్చునే. 69

దూరదేశముల కేగవలసివచ్చినప్పుడును-శత్రువులను జయింప బోవునప్పుడును వేటాడుటకున్న విద్యాప్రసంగముల దేలునప్పుడు

ను రాజులకు గజంగడు సహాయమొనరించి జయముచేకూర్చును- యిట్టి సహాయమొనర్పదగిన వేమైన గలవా?

ఉ. వారణసేనలెన్నయిన । వాజిబలుండగు రాజు కెప్పుడున్
వైరులభోరగెల్తురని । వారణరాజులు నిక్కువంబు దు
ర్వారపు వాజియొక్కటి ని। వాసమునం గలిగున్న జేనికిన్
వారక శంకనొందుదురు । వైరులు మున్నుగ కంపభూవరా. 70

శా. విశ్వంబందు వసుంధరాపతులకున్ । విఖ్యాతిబీజంబులై
యశ్వంబుల్ గడునాథుకార్యములు చే। యంజాలు చందంబునన్
శశ్వద్దాన పమాఃపటీవిలసన। స్తంబేరమంబుల్కనున్
యైశ్వర్యాఢ్యపదాతిలోకములు సే। యంజాలునే కమ్మరన్. 71

చ. కరిరథవీరభీషణ వి। కార జలగ్రహకోటిచేతను
త్తరమగు వైరిభూరమణ । సైన్యపయోధి నన్నశ్వమం
దరగిరిద్రచ్చగాక మరి । తక్కినరీతుల ద్రచ్చవచ్చునే
యరయగవీరలక్ష్మి నిల। నాథశకంపధరాతలేశ్వరా. 72

గజబలములు రథములు-పదాతులు-జంతువులతో నింపబడిన కంటకములు గల్గి తరింప శక్యము కాకయుండు శత్రురాజుల సైన్యమను పాలసముద్రమును ద్రచ్చుటకు నశ్వమె మందర పర్వతము. అదియే లేనిచో శత్రుసైన్య పయోధిద్రచ్చుట యెట్లు?

మ. ధరణీమండలమెల్ల నశ్వముల చే। తంజాల సిద్ధించున
ద్ధరణీమండల సిద్ధియైన వలనం । ధర్మార్థకామంబులన్
ధరణీ పాలకమండలంబులకు హా । స్తప్రాప్తమౌ గాన య
ద్ధరణీ రాజుల లాభసంపదకు గం । ధర్వంబులే మూలముల్. 73

రాజ్యభోగములు అశ్వములచేత లభించును. రాజ్యమువలన ధర్మార్థకామమోక్షంబులను చతుర్విధ ఫలంబులు లభించును. కా



వున రాజుల జయమునకు-సౌఖ్యమునకు-(యిహపరసౌఖ్యమునకు) మూలకారణము లీయశ్వములె గదా.

శా. దావానేక పరోహితంబు ధరవో । త్తాలంబు శాంతాపశం
పానూనద్యుతి దుర్నిరీక్షమురుబా । ణాసారముద్యద్విప
త్సేనా వారధి మండలంబు గరిమం । జెండాడు నుద్దండతన్
భూనాథుండు హయాధిరూఢులగుచున్ । బోరున్ సమీరాకృతిన్.

చ. వరశుభలక్షణంబులను । వర్ణనకెక్కిన ఘోటకంబులన్
ధరణిపుడెక్కిపోవలయు । దజ్జగతీ పతిగోరివచ్చు నిం
పరుదున శత్రులక్ష్మి విభ । వాన్వితయై యభిసారికాకృతిన్
దురమున గంపభూరమణ । దోర్బల భీమకుమార మన్మథా. 75

క. వర్జితదుష్కృతసుకృతో
పార్జితవివిధార్థనిష్ట । రాహవకేళిన్
నిర్జిత శత్రుసముత్కర
మార్జితవైభవ సముఖ । తాయత కీర్తిన్. 76

సీ. చెలగి దేవాసురా । దులకు నయ్యింద్రుడు
సామంబులను దేవ । పాతసమితి
నాత్మ భాగ్యంబున । ననిల దేవునియందు
నమృత పూరంబుల । నండములును
వాజులసృజియించి । వనజాసనుడు వాని
కన్నుల కమలారి । కమలహితుల
వాతెరసురనది । వాణి జిహ్వాకయందు
యెదనగ్ని మణుగు । యెడల దిశల
పసరునుక్కిన నంగము । నసలు నిలిపె
కాన వారులను వేల్పులు । గా దలంచి
నెమ్మి పూజించి యెక్కిన । నృపుల కెచట
జయము చేకూరు గంపన । క్ష్మాతలేంద్ర. 77

మ. సుమనోవాహిని రోమరాజి జల । ధి స్తోమంబు కాంచీకళా
పము శైలంబులు చన్నుగుబ్బలు పుర । ప్రాకారముల్ తార్క్ష్యహా
రములై యొప్పగ నొప్పుచున్న యతుల । ప్రారంభ విశ్వంభరా
ప్రమదంబార సుఖంచు యశ్వపతియున్ । ప్రస్తావర శ్రీగతిన్.

చ. తురగము నాజినెక్కి నిజ । దోర్బల లీలలజూపి విద్విష
త్సరకరవాలధార దెగ । గాంచిన పుణ్యుడు నందగాంచు న
త్తురగము మేనిపై గలయ । దోచిన రోమము లెన్ని యన్నివ
త్సరములు నాకలోక వని।తాసుఖ ముఖ్యవిశేషసౌఖ్యముల్ 79

ఉ. నెమ్మది లోననెంతయును । నిశ్చలభక్తి చరింపరేవునే
మమ్మున సర్వలక్షణ స । మన్వితమైన హయంబు నిష్టదై
వమ్ము దిభాతినే నృపతి । వందన కృత్యము లాచరించు ని
త్యమ్మును నామహీపతికి । నాయువలును నగ్గలంబగున్. 80

చ. సమవిషమాజి రంగముల । శత్రుశిరంబుల దూరి పారుచో
గమిగొని పేర్వులెల్లదెగి । కాళ్ళను దాకుచు వ్రేలుచుండినన్
దమక మొకింత లేక నుచి । తస్థితి నేలిక నుద్ధరింపు చి
త్తమతురగంబు దాని నుతి।దామర చూతియు జేయనొప్పునే. 81

మాలిని. పరిహృతరిపు గర్వా । ప్రాప్తగర్వాప హార్వా
భరణ విపులసేనా । ప్రఖ్య నాఖ్యాభిరామా
పరిచిత న్నపవిద్యా । ప్రస్ఫురద్గద్య పద్యా
చరణ పతిత భూపా । చాళుకీవంశ దీపా.

గద్యము.......................................................

భైరవాచార్యపుత్ర మనుమంచిభట్టు ప్రణీత
మైన హయలక్షణవిలాసంబునందలి
ప్రథమాంకురము.

శ్రీరస్తు.

# అశ్వలక్షణసారము.

## ద్వితీయాంకురము.

శ్రీరమణీ సేవాస్పద
పారీణ వివేకపరమ । పావనమూర్తీ
సారాచారవదాన్య
ఝూన్మరుహ విద్యావిహార । కంపకుమారా. 1

లక్ష్మీదేవిని సేవించునటువంటి వివేకములుగలవాడుపావనమైన
వాడా...కృతిపతియైన కంపకుమారుని కన్వయము.

క. తురగస్తుతి పద్యారస
ధరవిశ్రుతగతుల రీతి । దగజెప్పెదనా
దరభరితహృదయ పద్మను
కరమరుదు గజిసికి దొడవు । గా జేయు మొగిన్. 2

క. వరలక్షణ నామంబులు
పరిపాటిగ జెప్పుచోట । పలికిన రీతుల్
పరికించి కరుణసేయుడు
సరసగుణోదారు లయిన । సత్కవులెల్లన్. 3

శుభలక్షణముల నామములను అవియుండుస్థానములను బాగుగా పరిశీలించి ఒప్పులు పరిగ్రహించి తప్పులు మన్నింపుడు. ఈపద్యము గ్రంథారంభములోనిదై యుండవచ్చును.

క. ప్రకటంబుగ నావృత్తము
ముకుళము వత్సావలీఢ । మూర్మయు పాదు
ర్ధకమును శుక్తిశత పదియ
నగసుళ్లీ క్రియ నెనిమిది । యేతద్రూపంబుల్. 4

ఆవృత్తము- ముకుళము- వత్సము - అవలీఢము మూర్మము పాదుకార్ధము- శుక్తి, శతపదియను ఎనిమిదివిధంబులుగ నుండును.

సీ. ఆవర్తమ మరాప । గావర్తమున కెన
పాదుక పాదందు । పాయగొమ్మ
ముకులంబు మల్లికా । ముకులంబు సైదోడు
శతపాది జర్రికి । సరిగడంబు
చిప్పకు శుక్తినె । చ్చిలి పాదుకార్ధంబు
తునిసిన భాగంబు । తోడుదోడు
దూడ నాకువునకు । దొనయు వల్మీకంబు
మూకకుమంచున । మూహామరయ
నిట్టిసుళ్ళ ప్రమాణంబు । లేర్పరింతు
పూర్వశాస్త్ర క్రమంబున । బొల్పు మిగుల
అహితహృద్భల్లరాయసా । హత్తిమల్ల
మహిత విభవేంద్ర కంపకు । మారచెంద్ర. 5

ఆవర్తమనుసుడి గంగలోనిసుడి, ముకుళము మల్లెమొగ్గ శతపాది- జెర్రిశుక్తి- ముత్యపుచిప్ప, పాదుకార్ధ- విరిగినపాదంబు, వల్మీకము- పుట్టమూక- మంబునమూహావలెయుండును.



వ........................తత్ప్రమాణంబులు సుళ్ళయొక్క ప్రమాణంబుల జెప్పుచున్నాడు.

సీ. అంగుళత్రియమున । నవలీఢకము నిల్చు
రెండంగుళంబుల । నుండుశుక్తి
చతురంగుళంబుల । శతపాది పరినాటి
పాటించు నంతన । పాదుకయును
ముకుళంబు సుడియును । మోబునంగుళ చతు
ర్భాగంబునందు త్రి । భాగమునను
పాదుకార్ధము హీన । పాదాంగుళంబువ
మూకమష్టాంగుళ । మునదనర్చు
నిట్లు చెప్పిన వాటిని । నెల్ల సుళ్లు
నిలిచెనేనియు దమతమ । ఫలము నిచ్చు
నట్లు కాకుండ నందల్ప । మధికమైన
చండభుజబల మీసర । గండకంప. 7

వ. ఇట్లు వివరించిన యెనిమిది దెరంగుల సుళ్ళలోపల శుభాశుభవర్తంబులు పరికించు నెడనావర్తంబులు ముకుళంబులు శుక్తులు శుభంబులు ప్రధానంబులై యుండు తదావర్తంబులు వాహంబులకు గొన్ని శుభంబులు గొన్ని యశుభంబులు నన రెండు దెరంగులై యుండు నవిధృవావర్తంబులు పదియును పదినెలం బాయకుండు నాగంతుకంబులయిన శుభాశుభవర్తంబులు నూటపదమూటిలోన ముప్పదియేడు శుభంబులును డెబ్బది యాఱు యశుభంబులును ననబరగుచుండు తత్ఫలంబులు తన్నివాసంబులు ధృవంబుల కధిదేవతలను గ్రమంబున వివరించెదను. 8

పైనవివరింపబడిన యెనిమిది విధంబులైన సుళ్లలోనుశుభాశుభములను గనుగొనునప్పుడు ఆవర్తము- ముకుళము శుక్తిశుభ

ప్రదాయకములై యుండును. ఆవర్తములలో శుభాశుభముల కలిగి రెండు తెరంగులైన యావర్తంబులయ్యెను.

క. ఉరమున శిరమున రంధ్రో
పరంధ్రముల రెండు । ప్రస్థానములో
నుత్తరమున నొకటొకటిగ
వరవాజుల పయిని దశ । పదిధృవులయ్యెన్. 9

గుర్రమునకు 10 ధృవులుండవలసినస్థానములు. బాహు ప్రథమాశ్వాసమున 11 వ పద్యము. మరల నిచ్చట నేల చెప్పబడియెనో తెలియదు.

గుర్రముయొక్క తొలంకులందును, శిరముమీదను నుదుటను- వక్షమునందును.

అధిదేవతలు.

మ. వరగంవాజి తొలుంకులం శిరముపై । ఫాలప్రదేశంబునన్
వరుసన్ వక్షముపై జనించిన సుశుల్ । వర్ణ్యంబులో సుళ్లకున్
నరనారాయణ యక్షరాక్షసధ్రువుల్ । నక్షత్రనాథార్కులు
న్నరతాప్తుండును మందగంధ వాహుండున్ । నాసత్యులుం దేవతల్. 10

గీ. మొండిమస్తక హీనమై । యుండు వాజి
జతలకు జెడ్డయది కడు । ముట్టదగదు
మున్ను తానున్న నెలవున । నున్నహరుల
మన్నిగొనికాని నిలువనీ । దెన్నగతుల. 11

చిన్నతల గలిగియుండి- సుళ్ళులేక మొండిదైనట్టి హయమును ముట్టుటకైనను తగదు. అదిశాలలోనున్న యితరగుర్రములకు గూడ హానిచేయును.

క. నెలవులముప్పదియునుగల
తురగంబును బ్రతుకు పెద్ద । కాలము శుభమై



నిలువదు నెడవేశుభములు
వెలయకయనిగొన్నిధృవులు । వెలితైయున్నన్. 12

ముప్పదిసుళ్ళకు తక్కువయైయున్న గుర్రముఎక్కువకాలము బ్రతుకనోపదు.

క. నెలవులువిడిచిపదములో
పలనొక్కటి విడువబడిన । పరిపాటిమెయిన్
బలువక్కతక్కినధ్రువములు
గలతురగము బ్రతుకువాడు । గట్టగనగునే. 13

ధృవు లుండవలసిన స్థలములలో నున్నయెడల వాగుర్రమును బ్రతుకదలచువాడు కట్టదగదు.

క. హీనావర్తంబులు ఫల
హీనముగా జేయుకొలది । నెక్కువయైనం
మానవనెవ్వగ నొసగును
గానం ధృవుకొలంది నిలుపగావలె హరికిన్. 14

ఆవర్తంబులను సుళ్ళులేని తురగము ఫలమీయజాలదు. ఎక్కువయైన నావర్తంబులు గల తురగముగూడ తీరనివ్యథనొసగును. గాన కొలదిగా ధృవులుగలిగి హరిని నిలుపవలయును.

క. నడుము దెగి రెండుదెగవై
పొడమినధృవుగలుగువాజి । బోదోలకనే
జడుదు తెగి నెక్కు నాతని
ఒడలునదల పొత్తకూడి । యుండదు తడవై. 15

సుడినడుమన తెగి రెండు చేయబడిన తురగమును సాహసించి యెక్కువాడు చిరకాలము జీవింపడు.

క. నెలవుల నిలుపకదా పలి
వలపలిదెసకు దొలగియున్న । వలపలిసుడి దా

పలిదెసకుజనిన హరిభూ
స్థలినిజభూవిభుని రాజ్యవిత్త । చలనలుసేయున్. 16

కుడివైపున నుండవలసిన సుడి యెడమవైపునను ఎడమవైపుననుండవలసిన సుడి కుడివైపుననుయున్న తురంగము యజమానుని ధనహీనునిజేయును.

## శుభావర్తంబులు.

క. నెలవులనుదట బాహులతో
కలనొస కంఠతలల । కేశాంతములన్
గూబలపై సరసత
గల సుళ్ళుశుభమునిచ్చు । కంపనృపాలా. 17

శుభావర్తలక్షణంబుల దెల్పుచున్నాడు.

నెలవులందును నుదుటలందును బాహువులందును, నొసటలందును కంఠతలమందును కేశాంతమందును చెవుగూబలయందును సుళ్లుగల తురగము శుభములనొసగును.

సీ. శలవుల కేశాంతములు రెండురెండట్ల
కొలకుల పదల వీనులమెదళ్ళ
మూడునాలుగురెండు । మూడులై నెలవుల
నాల్గింటసుళ్లున్న । గల్గునొసల
అదిమూడునాల్గునై । పదమూడుచోట్లను
పండ్రెండు సుళ్ళలో । భాగములను
కరయుగంబునరెండు । గడలనివాడ
వస్తువములమూడు । వరుసనిట్లు
నెలవు లిరువదిన్ని । బెటవారనిలిచిన
సుళ్లుముప్పదియేడు । శుభతరములు



తత్ఫలంబులెల్ల । తర్వాత వివరింతు
కంపరాజ భూని । లింపరాజ. 18

నెలవులయందును కేశాంతములయందును వీనులయొక్క మొదళ్ళను.

క. చక్కగ నెలవులరెంటన్
జక్కనిరోమజములున్న । సైంధవరత్నం
బెక్కిన రౌతుకులంబున
నెక్కాలమునిచ్చుచుండు । నిష్టార్థంబుల్. 19

నెలవులయందు రెండురోమజములు (సుళ్లు.) గలిగినటువంటి తురంగమును ఎక్కినరౌతునకు సర్వకాల సర్వావస్థలయందును యిష్టార్థముల నిచ్చుచుండును.

క. శుక్తులు కేశాంతములను
వ్యక్తములై రెండుగల్గు । వాహము నెక్కన్
యుక్తిగలవాడు విజయా
సక్తుండౌపుత్రపౌత్ర । సంపదగలుగున్. 20

కేశాంతములందు సుళ్లుగలిగిన గుర్రము నెక్కినవాడు విజయుఁడై పుత్రపౌత్ర సంపదలతో తులతూగుచుండెను.

గీ. హయము రంధ్రోపరంధ్ర పర్యంతభూమి
గానవచ్చిన సుళ్లుమే । ఖలములంచు
అట్టిమేఖలినెక్కిన । యధిపుడెపుడు
మణివిభూషణ సౌభాగ్య । మహిమదనరు. 21

క. విలుతురు తురంగవేదులు
వెలయగ జెవిగూబలందు । వృషభావర్తాం
బులుగల్గుతురగ రత్నము
విలసన్మణి కుండలాది । విభవములిచ్చున్. 22

చెవి గూబలయందున్న సుడికి వృషభావర్తం బనంబడును. వృషభావర్తంబుగల తురంగమును హయలక్షణ శాస్త్రసంపన్నులు అధిక విభవంబుల నిచ్చునని త్వరితముగ విలుతురు. (కొందురు).

సీ. నలుమూలలనుండు । నాల్గురోమజముల
చాతురంతికమను । సౌజ్ఞదనరి
ముమ్మూలలందుండు । మూడురోమజములు
త్రేతాగ్నినాగ వి । ఖ్యాతిదనరి
మొగిదంతిమైయుండు । మూడురోమజములు
నిశ్రేణికాఖ్యమై । నివ్వటిల్లు
సంగడిమై రోమ । జములు రెండుండును
యమళమనామధే । యంబుమించి
హయముఫాలంబుమీదనీ । యాకృతులను
దానకంబుల నాల్గింట । దనరిమించి
సుళ్లు పండ్రెండు ఫలమును । సొరిదివినుము
రాజదేవేంద్రయోభళ । రాజకంప. 23

నాలుగుమూలలను నాలుగు సుళ్ళుండినయెడల నద్దానిని చాతురంతికమందురు. త్రికోణాకారముగ మూడుమూలల సుళ్లుండిన త్రేతాగ్నియందురు. దొంతిని విధంబున మూడుసుళ్లుండిన నిశ్రేణిక యనంబరగును. రెండుసుళ్లు సమీపంబుననుండ యమళమందురు. ఈసుళ్ళన్నియు నొసటనుండవలయును వీనిఫలముల జెప్పుచున్నాను

క. నెన్నొసలజాతురంతిక
మున్నతురంగంబునుతమ । హోత్సవకరమై
సన్నుత ధరణీ రాజ్యస
మున్నత సౌఖ్యంబు లిచ్చు । నోభళకంపా !



నెన్నొసలుమీద చాతురంతికమను సుడీయున్న తురగమును మహోత్సవకరమైన ధరణీరాజ్యసుఖంబుల నిచ్చునని విలుతురు.

క. నిశ్రేణికఫాలంబున
విశ్రుతమగు ఘోటకంబు । విశ్వములోనన్
ఆశ్రితవిలసత్పరిరంభో
గశ్రీయవిభవమిచ్చు । గంపమహీశా. 25

నిశ్రేణికయను నామధేయముగలసుళ్ళు ఫాలభాగముపైనేయశ్వమునకుండునో అది విభవైశ్వర్యముల నొసగును.

మ. దిలంబారగ సుళ్ళునాలుగు నురో । భాగంబునన్ దిక్కులం
గదియంగాదగు రోచమానము సుము । ఖ్యస్థానమందుండెనా
వది శ్రీవత్సకి నామధేయమగు నా । యశ్వంబుచేకూర్చు స
మ్మదలక్ష్మీశ్రయభోగభాగ్య విలస । న్మాన్యప్రతాపోన్నతుల్. 26

ఉ. నాల్గురోమజాతముల । నాలుగుమూలల పేరురంబుపై
దాలిచియున్న తేజిప్రమ । దంబున నెక్కెడి మానవేశ్వరుం
డాలయమోన శత్రునిచ । యంబుసణంచి తదీయ ల
క్ష్మీ లలనా విశేషసుడి । కేరిగనుణ్ మహీకంపభూవరా. 27

గీ. సోలినురముమీద । శుక్తులుమూడుండు
సైంధవంబు సర్వ । సౌఖ్యదంబు
దానినెక్కి శత్రు । సేనల జెండాడి
విభుడు మగుడిదివ్య । విభవుడగును. 28

ఉరముమీదను మూడుసుళ్లుగల తురగముసర్వసౌఖ్యములను ఇచ్చును. అట్టిగుర్రము నెక్కినవాడు శత్రుసేనల చెండాడి అధిక విభవముకలవాడగును.

క. అంగద నామముగల్గుతు
రంగము బాహువుల సుళ్లు । ప్రఖ్యాతముగా

రంగ నవరత్నవిభవా
సంగతమొగి నిల్పసర్వ । సంపదలొసగున్. 29

అంగదనామము గలిగినటువంటి తురంగమునకు బాహువులందు సుళ్లున్నయెడల నానావిధరత్న భూషణములను సర్వసంపదలొసగును.

క. దేవమణి దేవమణియును
మానవుని గళంబుఁజేరి । మహినుండుట న
ద్దేవమణి గల్గుతురగము
దేవేంద్రశ్రీయొసంగు । కృతిగరిం నృపా. 0

సీ. ప్రాసాద తోరణ । వరత్రింశ............
సరసిజ వేదికా । స్వస్తికములు
త్రేతాగ్నియమళని । శ్రేణికా శ్రీవృక్ష
చాతురంతికగదా । చక్రములును
కలశాంగలశుక్తి । ఖర్జూరఖండేందు
వజ్రయూపాంకుశ । కల్పకములు
అశ్వత్థవర్ణ సూ।ర్యాష్ట పదాంబుజ
పాంచజన్యంబుల । పగిదినుండు
ధృవులురముపైనుండె నొసలిపై । నొండెగల్గు
తురగరత్నంబు నెక్కిన । నరవరేణ్యు
డరులనిర్జించి తద్రాజ్య । మనుభవించు
రాజకులదీప యాభళి । రాజకంప. 31

సీ. కటికంక నాసికా । పుటగండకరమూల
జానుమాన్యాహను । స్కంధములను
ఆలీఢ సృక్కిండపా।లాశ్రి తాండవ
కుక్షివాలస్థూల । క్రోడములను



భ్రూమధ్య కర్ణాగ్ర । ములరెండు ర్రెంకుగా
క్రోడఘోణాసన । ప్రోథములను
కాకసగణ్ణనాభి । కకుదుత్తరోష్టపు
హృతనాభి గండంబు । లొకటియొకటి
కుష్ఠికముల గళల । గూర్భల జంఘుల
నాల్గుకాళ్ళసుళ్ళు............సుళ్ళు
పొంగిపిపానమెగువ । మూగి దెబ్బదియారు
గాని హయమునకు । మేనకంప. 32

చిత్తము సుడియడరాచును
విత్తులసుడి పుత్రహారము । వీపునసుడిదా
హృత్తమునకు సరిహారికిని
కుత్తుకసుడియున్నహయము । గొనరాచార్యుల్. 33

బీజములపై సుడియున్న తురగమును ఎక్కినరౌతునకు పుత్రనాశనమగును. కుత్తుకమీద సుడియున్నను ఆతురగము కొనుటకు తురంగశాస్త్రజ్ఞులు సమ్మతింపరు.

చ. కటమున శంఖదేశముల । కన్నులకొల్కుల ప్రోథగండహృ
త్పుటములకక్షమూలముల । పుచ్ఛగుదంబుల క్రిందటన్ కకు
త్తటములకొక నాసనపదం।బుల జంఘులజానుసంధులన్
బటవగుసుళ్లు వింశతియు । పైననుయారుమహాగ్రదోషముల్.

35. గ్రంథపాతమువలన యీపద్యము నశించినది. అక్షరములు స్ఫుటముగ కాన్పించుటలేదు. అచ్చుపుస్తకమందున్న పద్యమున తప్పులు మెండుగ గానంబడియెను. అందుచే విడువబడెను.

ఉ. కాకసమందు రోమజము । గల్గినవాజియు రౌతునాజిలో
నూకికళేబరంబు మరి । నూల్కొనియుండగ జేరియుగ్రపుం

గాకులు గ్రద్దలుంగరచి । కండలు గుండెలు బీకిబీకిపే
రాకలితోడమిర్రిగుభయ । దారవముద్రిక లెల్లనిండగన్ 36

చ. హరికకుదంబుపైసుడి మహాదురితంబుగ సర్వసౌఖ్య సం
హరమొనర్చు నట్టిసుడి । యశ్వముగట్టిన నింటఁబుట్టినన్
సురలకు విప్రముఖ్యులకు । జూడక ముట్టక యివ్వనొప్పులే
కరిరిపుడేలు రాజ్యమున । కప్పుడెపారగ తోటలొప్పగున్ 37

గుఱ్ఱమునకు మూపుర ముండవలసిన స్థలమున సుడియున్న యెడల నయ్యది మహాదురితములు గలిగించును. కావున నట్టి సుడి గల తురగమింటఁబుట్టినయెడల కంటిదానినిచూడక విప్రులకీయవలెను. లేదా శత్రురాజ్యమునకు దోలవలెను.

క. కక్షావర్త తురంగము
నక్షీణబలంబుగల్గు । నధిపతికైనన్
నాక్షేణమ్మల వానల
నక్షయముగ దట్టవు । నాథకాదిపకంపా. 38

కక్షావర్తమను సుడిగల తురంగము అధిపతికి నష్టము కలిగించును.

కం. ఎదనొప్పనంపవానల
గదియుచు గురియించుననుచు । ఘనులెవ్వరుం
గదిసి కనువిచ్చిచూడరు
హృదయావర్తంబువాజి । నెక్కండగునే. 39

హృదయావర్తమను సుడిగల తురగము నెక్కినచో శరపరంపరలజిక్కి ఓటమిజెందుదుమని జనులెవ్వరద్దానిని జూడరు.

ఉ. జానువునందు సుళ్లుగల । సైంధవమున్ ఖాదినెక్కువాడు శో
కానల దగ్ధదేహుఁడగు । కాంక్షణచే యదిశాలనుండినన్



మానకచోరవైరినృప । మార్గణరోగవిషాగ్నిలదా
ధీనునిజేసి రాజ్యసుఖ । హీనునిజేయుట తథ్యమేరికిన్. 40

మోకాళ్లను సుళ్ళుగల తురగము నెక్కినవాడు శోకదవానలమందు జిక్కియుండును. అట్టిగుర్రము ఎవనిశాలలో నుండునో యాతడు దొంగలచేతను శత్రురాజులచేతను రోగాదులచేతను పీడింపబడి రాజ్యసుఖదూరుడగును.

క. వెన్నున సుడిగలతురగము
కన్నంతన విడకయెక్క । నడగుట యెల్లన్
మున్నుగొని బ్రహ్మరాక్షసు
డున్న మహీజంబు నెక్క । నుబ్బుటతలకన్. 41

వెన్నుపై సుడిగల తురగమును చూచినంతనే విడిచిపెట్టక ఎక్కుటచూడగా బ్రహ్మరాక్షసుడు నివసించియున్న మహీజమును ఎక్కుటవంటిది.

చ. హరికకుదప్రదేశముల । నశ్వమురొమ్మున వాజివెన్నునన్
తురగముజానుదేశముల । దోచినసుళ్లు మహోగ్రదోషవి
స్ఫురణనుదాని........జూచి జలంబుల గ్రుంకుకొట్టి భూ
సురులకు దానమిచ్చినరి । శుద్ధుడుగావలె కంపభూవరా. 42

క. బటువై దూవర్తంబులు
కటములరెండెడలగల్గు । గంధర్వము
త్కట దోషకారియది దా
కటకటమునపతినిజముని । కడకనుపుజామి. 43

గండభాగములందు రెండుప్రదేశముల సుడిగల తురగములు ఎక్కువయైన దోషము గలిగించవనియు శీఘ్రకాలంబున రాతును యామ్యదిశానాధునిపురమున కంపును.

క. శంఖావర్తతురంగము
సంఖ్యాతబలంబుగల్గు । జనపతిసేవన్
పుంఖాన పుంఖశరముల
పేరింఖితుగా జేసియతని । పెంపణగించున్. 43

శంఖావర్తమను సుడిగల తురగము నెక్కిన రౌతుయొక్క చతురంగసేనలను చంపి అతనియొక్క పెంపు సు[ఖము] నశింప జేయును.

క. శోకావర్తతురంగము
భీకరహయకరిపదాతి । బృందమునైనన్
జీకాకు సేయుగానం
గైకొనరత్తేజిరాయ । గండరగాలీ.

శోకావర్తమను సుడిగల తురంగము గలిగియున్న సేన పర రాజులచే చీకాకునొందింపబడునని రాజులు అట్టిహయంబును గొనరు.

క. గండికులు ఘోటకంబులు
గండములనైనసుళ్ళు । కర్తలకుమహా
గండము లనిహయవేదులు
పండితసమ్మదముజూపి । పల్కిరిమొదలన్. 45

గండ్రిములకు గండభాగములందు సుళ్ళుండినయెడల యజమానునకు గండముగునని హయవేదులు జెప్పిరి.

క. దండమునుడి గల తురగము
భండనమున నమ్మతోడ । బలుదెసననుపున్
చండమరీచీవలన
న్మండలమధ్య ప్రదేశ । మార్గముదూరన్. 46

క. క్రోడావర్తతురంగము
వేడుక నెక్కంగ గోరు । వెఱ్ఱికి నోరున్



మూడుట నెక్కమయనిము
న్నాడిరి హయశాస్త్రవేదు । లాబలకంపా. 47

క్రోడావర్తతురంగమును ఎక్కదలచువానికి నోరుమూయబడుట సంభవించును. అ[జయము] కలుగును. అని హయవేదులైన వారలు దెలిపి[చున్నా]రు.

గీ. గ్రంథపాతము బాణనామకక్రియల కాహారమైనది స్ప[ష్ట]ముగా [జూపిం]చుట లేదు.

క. నాసాపుటమున ధృవులును
భాసిల్లెడు వాహమెచట । బంధురరోగ
వ్యాసంగునిగా జేయుట
మోసంబది దానినెక్కు । మూఢుడుగలడే. 49

ముక్కురంధ్రములసమీపమున సుళ్లుగల తురగమును ఎక్కజనదు. ఆతురంగము నెక్కుటవలన రౌతునకు రోగప్రాప్తియగును. ఎంతమూఢుడైనను దానినెక్కబోడు.

క. వ్యాధులచేగడు
బాధించుచు నేత్రకూలం । భవరోగముల
శోధకులు వినుడుమీరె వి
రోధముగావించుహయము । భూమిద్విముడునే. 50

నేత్రకూటములందు రోమములుగలిగిన తురంగము యజమానుని మనోరోగములచే పీడింపబడునట్లు జేయునని తెలియంగవలయును.

క. ఘోటంబుల సుళ్ళుండిన
ఘోటంబుల పతులమీరి । కులమునణంచున్
పాటించుచుండి నడచును
పాటించిరి శాస్త్రవిధులు । బర్బరబాహా. 51

సులభగ్రాహ్యము.

క. ముక్కుదూలంబున నడుమున
ప్రకటితముగ రోమజంబు । పాలిట్లినఘో
టకము విభుమృత్యుదూతని
సకలతురంగజ్ఞులెల్ల । చదివిరిమొదలన్. 52

ముక్కుదూలముయొక్క మధ్యను సుడియున్న తురంగము మృత్యుదేవతయొక్క దూతయని దలచి హయలక్షణవేత్తలు బలుకుదురు.

క. ఘనమగు దారిద్ర్యంబున
మునగగ నెదగోరునట్టి । మూఢుడుగొనుచో
హనుజములు గొనుచువాహము
ననుపమమగు నారాయమీవ । లాంఛితకంపా. 53

దవడలయందు రోమములుగల తురగమును దరిద్రముగోరుకొనువాడు తక్క నితరుడెవ్వడును గొనడు. మిక్కిలి దారిద్ర్యమొనగూర్చును.

క. తురగంబు మీదిపెదవిన్
నిరతముగా రోమజంబు । నిజమగుతల్లిన్
సురరాజు జూడననుపును
చిరకాలంబుండనీదు । సిద్ధంబధిపా. 54

తురగముయొక్కమీదిపెదవిపై సుడియున్నయెడల రౌతుయొక్కతల్లిని స్వర్గమునకంపును.

క. పొలియంచు వాజిపోత్రస్థలికిందటి మూడురోమ । జంబులలోదా
పలిసుడి పతిజనకునివల
పలిపతియన్నగనుమధ్య । భాగముపతియున్.                  55



గుర్రముయొక్కముక్కుక్రిందను మూడుసుళ్లుండినయెడల-దాపలిసుడి రౌతుయొక్క జనకుని- వెలుపలిసుడి రౌతుయొక్కసోదరుని- మధ్యసుడి రౌతును సంహరించును.

క. పెదవులసుళ్ళు హయంబే
విధమున నిజభర్తసౌఖ్య । విభవములెల్లన్
బింబము నలరాహువు
విధమున్ననది మ్రింగుదనకు । వ్రగ్గినయెడన్. 56

రెండుపెదవులందును సుళ్ళుండరాదు. ఉన్నయెడల రౌతుయొక్కసిరిసంపదలను- చంద్రునిరాహువుకబలించురీతిని గబళించును.

క. కందము సుడిగలతురగము
నిందింతురుతురగశాస్త్ర । నిపుణులు దానిన్
డెందమును భీతిగల్గిన
మందరమనువారువాజి । మొననెక్కుదురే. 57

మూపున సుడిగలతురగమును హయలక్షణవిదులైనవారలు గొననిచ్ఛగింపరు.

క. భావకులు వినుడుతురగము
గ్రీవావర్తంబు మిగుల । గీడై భువిలో
నేవిధమున వారోహకు
జీవంబున తిరుగనీదు । సిద్ధంబుహరీ. 58

గీవావర్తమను సుడిగలతురగము రౌతునకు హానిసేయుచు-పెక్కుదినములాతని భూమిలో నిలువనీయదు.

క. మన్యావర్త తురగము
విన్యాసము భర్తవంశ । విభుప్రాణముపై
అన్యాయము తలచుటగుణ
ధన్యాత్ములు చానినెక్క । దగగొనరెందున్. 59

మన్యావర్తమను సుడిగలతురంగము యజమానుని ప్రాణముల దీయదలచునని తలచి ప్రాజ్ఞులైనవారలద్దాని నధిష్టింపనొల్లరు.

క. మునుచెంపల రోమజములు
గనుపట్టు హయంబునెక్క । గడుగుటయనిలో
తనభటులు దానుతథ్యము
ననుబోతును ప్రియముతోడ । నెక్కుటకృష్ణా 60

ముందరిచెంపలపై సుళ్ళుగలతురగమును నెక్కుట- యుద్ధభూమికి భటసైన్య పరివృతుండై ఎనుబోతులనెక్కిపోవుట వంటిది. అశుభకరము.

క. తక్కగ శత్రుక్షోభము
మిక్కిలిగాజేయుచుండు । మేదినిమీదన్
నిక్కంబై వాహనముల
ప్రక్కలరెండేసిసుళ్ళు । బర్బరబాహా. 61

గుర్రముయొక్క రెండుప్రక్కలయందును రెండేసి సుళ్ళుండినహయము తన యజమానునియొక్క శత్రువులు మిక్కిలిగా దుఃఖించునట్లు చేయును.

క. పెట్టెడసుడిగలతురగము
నెట్టణరణవీధిలోన । నిశితాస్త్రములన్
పట్టించు రౌతునప్పుడె
జుట్టించును నిర్జరీకుచంబుల కెలవిన్. 62

పట్టెడపెట్టుచోట సుడిగలతురగము యజమానుని రణరంగమందు పట్టించి శత్రువుల కప్పగించును.

క. తక్కెడరోమంబులపై
జిక్కనెడబాయనీక । చెలువంబొందం



నొక్కించు కర్తసంతతి
వుక్కిటసుడిగల్గువాజి । శోకంబగునే. 63

సులభసాధ్యము.

క. గుదనాభింకటిశిలల
నుదరంబుల సుళ్లుచేత । నొనరినవాజిన్
మొదలుగగడమకర్తల
నుదురామయవేదనలకు । నొప్పునజేయున్. 64

సులభసాధ్యము.

క. పెంటొడలసుళ్ల వాహము
సందేహములేకభువిని । సమరావనిలో
జిందంబూడిన విధమున
బృందారక నుతులమీద । పెలుచంద్రోచున్. 65

పైదొడలయందు సుడిగల తురంగము యజమానుని రణరంగమున చంపును.

క. బీజంబులసుళ్లుండిన
వాజుల గొననొల్లరెట్టి । వారునుభువిన
త్తేజులు పుత్రశోక
భ్రాజిష్ణులజేయుగాన । పరిహారంబుల్. 66

బీజములపై సుళ్లుగలిగిన తురంగములను యెవ్వరును గొనసాహసింపరు. ఆగుర్రములు యజమానులకు పుత్రశోకము తప్పక కలిగించును. గావున వర్జనీయములు.

క. క్లేశయుబొందగజేసెవి
నాశముగావించుననుచు । నాగరికుని
ద్దేశంబుగలదుగావున
గోశావర్తంబువాజి । గొనరాదెందున్. 67

గోశావర్తమను సుడిగల తురంగము పలువిధములైన క్లేశముల నొందించి యజమానునకు నాశనముగావించునని పెద్దల పల్కులు కలదు గావున యట్టితురంగములను గొనరాదు.

క. నందనులు దానుపరమా
నందంబున నుండదలచు । నరనాథుడు దా
ముందును వెనుకల
నందిరువుల సుళ్లున్నహయల । నవని౦గొనునే. 68

సులభసాధ్యము.

క. తక్కకమోకాళ్ళనునిరు
వక్కలసుళ్ళున్నవాజి
దెక్కవిజయముగలదై యనుపుని
విక్రమపడి ఘోర్నిమెల్ల నిరుపమకీర్తీ. 69

పద్యమునందు లక్షణము తప్పుగానున్నది. అర్థము స్ఫురింప లేదు.

క. నాసములసుళ్లుహరులం
దోషంబులు పుట్టుననుచు । తొల్లిటిపెద్దల్
వ్రాసిరి గావున దానిని
దోసంబెంచగనెక్కరాదు । రతిరాజనిభా. 70

ముక్కుమీదను సుళ్లుగల హయమువలన శోషములధికముగా జన్మించుననుచు పెద్దలు వచించియుండిరి కావున దానినెక్క వలదు.

క. చెనటి గళావర్తపుహరి
గొనివెరువక యింటగట్టుకొని । యుండెడియా
తనియింట మృత్యుదేవత
యనయము కాపురమునిలుచు । నదిసంశయమే. 71



గళావర్తముగల తురంగరత్నమును భీతిలేక యెవడు తనయింటనుంచుకొనునో యాతనియింట మృత్యుదేవత నిలుచుననుట కేమాత్రమును సందియము లేదు.

గీ. కర్ణహీనుజేయు । గాదేనిరవుతును
కర్ణరోగబాధ । కలితుజేయు
చెవులసుళ్ళవాజి । జిట్టని యవ్వారు
నెక్కనేలవగల । సొక్కనేల. 72

చెవులయందు సుడిగల తురంగము తన్నధిరోహించువానిని కర్ణరోగముచే పీడింపబడువానిగా నొనర్చును లేకున్న చెవులులేని [illegible]గా జేయును. (చెముడువచ్చును.)

గీ. కుష్టికముల జంఘలగళ । కూర్చజంఘ
......సుళ్ళుగల్గువాజిజూచి
యెక్కబోవువాడు జమునిపాడగాన
బోవువాడనిరి శాస్త్ర । విదులైనఘనులు. 73

గ్రంథపాతమున నర్థముస్ఫురింపదు.

క. తనపతియు దాను నిక్కము
నని లోపల నణగు । ననివహార్తిహయం
బును దూషించిరి త్రికతల
మన సుడిగలవాజి చంద । మున కంపనృపా. 74

వహావర్తియను సుడిగల తురంగము తన పతితోగూడ యుద్ధభూములందు గూలుదురని పెద్దలు రచించిరి. త్రికతలమునసుడియున్న వాజిగూడ నట్టియవస్థనేపొందును. త్రికతలము- పృష్టభాగము.

ఇవిక్షేత్రికాలఫలములు.

క. మేలుదెసగీడిసుళ్లును
మేలు ధృవుల్ గీడుచోటు । మేల్కొనియున్నన్

మేలుం గీడును జూయా
సాళువ బిరుదాంక కంప । జగతీనాథా. 75

క. పలదెసగెడు పలపైదా
ఫలిదెసగోడిగలమేన । ప్రభవించునసు
శ్శైలమిఁ గీడొనరింపవు
కలియుగ కర్ణావతంస । గంపకుమారా. 76

చ. అరయప్రదేశమధ్యమున । యందుదొలంగక నిల్చియున్న రో
మరుహాఫలంబునల్పమగు । మధ్యమమైన ఫలంబుచూపునా
యిరుగడలంజనించు సుడి।హీన ఫలంబుడగ్రరోమజం
బరుదుగ తత్ఫలంపు క్రమ।మాలిగ రోమజు మెన్నిజూడగ

గీ. లక్షణములను లక్షణ।వర్తనములు
చూచుచోటను మేలైన । సుళ్లుమిగుల
సదృశ్యమై నయశ్వంబుగా । జనునుగానగ
కాకయున్నను దప్పగు । గంపభూప. 78

క. హరసిదళక్షేత్రింబుల
పరిపాటిమెరింగి హరులు । పయిదోచినరో
మరుహాఫలములు దాకెటి
పరిహారణముజెప్పవలయు । భావజ్ఞుండే. 79

క. లుఢితమదలోభిపారగ
పరితగుణాంకిత మహాత్మ।పబంధానవ
కఠినపుహృదయభూరుహ
కుఠారకతారిరాయ । గుణరత్ననిధీ. 80

క. ఉత్సవనాకాధీశ్వర
వత్సలశరణాగతామృ।తస్తుతపరిచా



కాత్సంత్యోభితసుఖసం
దీప్తిమతీదాల్లు వాక । ధీ ప్రజ్ఞనిధీ. 81

మాలిని. సుఖవిబుధసుధామా।సోమనిక్షిప్తహేమా
ప్రకటసుభగరత్నా।పాత్రరాజీకయత్నా
పకట సాధుమాజా । పస్సురదారికాదా
ప్రకృతివికృతికారీ । పారిజాతానుకారీ. 82

గద్య..... భైరవాచార్య పుత్ర మనునుంచి భట్టుప్రణీతమైన
హయలక్షణవిలాసంబునందలి ఆవర్తలక్షణం
బన్న ద్వితీయాంకురము.



శ్రీరస్తు.

# అశ్వలక్షణసారము.

## తృతీయాంకురము.

శ్రీకరకటాక్షవిజయ
శ్రీకాంతా కృష్ణరాయ । సిద్ధకృపాణా
స్వీకృత సత్వరపర
భీకరభటయూధకంప । పృథ్వీనాథా. 1

కృతిపతికి సంబోధనము.

క. వివరించి దశాక్షేత్రము
ల విభాగము లొనరజెప్పె । దను నేరుపునన్
చెవిజేర్చి వినుము మనమున
తవిరింపగ నిదిసుమి ప్రభా । పదములు రెండున్. 2

దశయన నెద్దియో క్షేత్రమననెద్దియో బాగుగా బోధపడు నట్లుగా జెప్పెదను. శ్రద్ధాళుడవై యాలింపుమనిమనుమంచిభట్టుకృతి పతి నుద్దేశించి చెప్పుచున్నాడు.

సీ. అశ్వంబునకు పరమాయుః ప్రమాణంబు
వదలు ముప్పదిరెండు । వత్సరములు
పరమాయువందులో । పదియవభాగంబు
తనరారు నొకదశ । యనగంబరగు



*మూడేళ్ళు రెణ్ణెళ్ళు । మున్నాళ్లు దివసంబు
లొకదశ కలదియై । యొనరుచుండు
నత్తెరంగున దశ । లైదైను చెలువొందు
పన్నియా క్షేత్రముల్ । పదిలమైన
ఛత్రమహిమంబుతోడ నా । క్షేత్రములను
బావలక్షణాంగుల । భాగమెరిగి
జెప్పగాదగు తత్ఫల । మొప్పగాద
రాజదేవేంద్రియా భళి । రాజకంప. 3

హయములకు ముప్పదిరెండుసంవత్సరములు పరమాయువు. ఈ 32 వత్సరముల యాయుఃప్రమాణమును 10 భాగములగా చేసిన యొక్కొక భాగమునకు దశయనిపేరు. దశాపరిణామము మూడుసం వత్సరముల రెండుమాసముల 12 దినములు.

*మూడుసంవత్సరముల రెండునెలల 12 దినములొకదశ.

వ. అట్టిదశాక్షేత్రభాగం బెట్టిదనిన ప్రథానాధిఫాలాంతంబు క్షేత్రం బై చెల్లు నిగళస్తుత్యదాద్యుత్తమాంగంబులు రెండవక్షేత్రంబనం బడు, వన్యగళస్కంధంబులు మూడవక్షేత్రం బనంబడు కడు దం డకాకజతర్వక్షో భాగంబులు చతుర్థక్షేత్రం బై నెగడు బాహు క్రోడంబులు పంచమక్షేత్రం బనంబరగు ఊరుబాహుకన్యక్షిండ రోహిణసూలలు నవమక్షేత్రంబైవర్తిల్లు హృదయము వక్షపార్శ్వ ములు షష్ఠక్షేత్రం బనంబరగు ఊరు ఖురాంతంబుగా జంఘచతు ష్టయంబులు దశమక్షేత్రం బనంబరగు అట్టిక్షేత్రంబులు కడపల యట్లుగాగ గోడిగలమేన నిరీక్షింపునెడ దశమక్షేత్రంబు నాదిగా నాదిక్షేత్రంబ దశమంబుగా నవరోహక్రమంబున నెన్నదగును. క్రమమున దశాక్షేత్రంబుల తెరం గెఱింగించెద.

క. అరుణాంభోరుహ పత్త్రి
స్ఫురణదురంగంబు జిహ్వ । పొల్పుగ జిహ్వాం
తరమునదాలు స్థానము
సురుచిరముగ జిహ్వ కాద । సూనము తెలియన్. 5

క. పరువడి వ్యంజనదంతము
నిరుణుగు మరియు నాలు । గెనగగ దంష్ట్రల్
ఖురములు నాలుహనుజులు
నిరువదియును నాల్గు । హరికి గంపనృపా. 6

సీ. ... ... ... ... ... 7

చ. కనుగొని ప్రోథలోచన యుగంబుల మధ్యను భూమిఘోణ
యెనుభయపార్శ్వదేశముల । వర్తిలు గర్తియుగంబు దానిపై
యనువగు శుక్తికాయుగళి । మారసిచూడ దురంగజాతికిన్
దనరిన నాసికాహనువ । దంబుల సంధుల గండపాలికన్. 8

క. పలువరుసకు గప్పినవి
నలకడ నోష్ఠములరెండు । నవిగూడి సం
దులు సుక్కృవమునగు(రెండు) తే
జులకధరోష్ఠముల క్రింద । చుబికం బధిపా. 9

గీ. గండఘోటాంతరమునుస్వ । మండలంబు
అశ్వపాదంబు లరయగ । నశ్వములకు
కన్నులప్పారు దానిపై । కార్తిమీరి
మహితవిభవేంద్ర కంప । మారచంద్ర. 10

సీ. హరునకు సత్కీవ । తృష్ణావృతంబాశుక్ల
మండలం బాశుక్ల । మండలంబు
మధ్యంబునకు కృష్ణ । మండలంబాకృష్ణ
మండలంబులకును । మధ్యదృష్టి



మండలంబాదృష్టి । మధ్యంబునిర్ధంబు
... ... ... ...
ఆకనీ నికముల । యాతభాగంబుల
భాగంబులనుగండ । మతిశయిల్లు
నేత్రయుగళిమీది । నేత్రకూటంబులు
పొసగుదానిమీది । భ్రూయుగంబు
భ్రూప్రస్త వాంతములను । పొలుపొందు ఫాలంబు
దానిపైస్తవంబు । ధరణినాథ

గీ. స్తవపదంబుమీద । సురుచిరమగుచుండు
శిరముదానివడల । జెవులుజెవుల
నెనుకపదయుగంబు । విలసిల్లుశిరములు
ఖటములబ్జనయన । ఘనముగాను. 12

క. రూపైకటనయనాంతస
మీపంబున శంఖయుగము । మీకాశినిలుగా
నేపాదు శంఖకటముల
పైపరిఘోటంబులమరు । బర్బరబాహా. 13

గీ. ఘోటగండస్థలములను । గదిసివెలయు
బాహ్యభాగంబు హనువులై । పరగుచుండు
కంఠహనువులసంధిని । గళము వెలయు. 14

క. గళవక్షంబులనడుమను
పొలుపగుకంఠంబుకంఠ । మూలమునకు వా
జులువారు బాహులుమధ్యను
వలవదు క్రోడంబుక్రింద । బాహువులమరున్. 15

సీ. బాహులవెలుపల । పరుగుజాంగలములు
జాంగలలముక్రింద । జానులుండు

కిదాములు వెలుపల । క్రిందబొతిరికములు
మసలు జానువుల । మందరముల
జానులకిందట । జాఘుల జంఘుల
వెలుపటిదెసలందు । వెలయుగములు
జాఘులక్రిందుమా । ర్చంబులకును మీఁదు
పడిహస్తమొనయుత । త్వరిసరమున్న
బనరుకూర్చంబుతన్మధ్య । మునగిరాంబు
పొలుచుగీర్చంబుకిందట । చుష్టికంబు
దానికిందటఖురసంధి । దానిక్రింద
శిరముతరువాత నఖశిఖ । నరవరేణ్య. 16

క. ఖురతలమునవిమ్మదెశ
క్షురమైమందూకివేయు । సక్షీరకమె
ఖురులు వెల్లుపలపార్శ్వము
కరమొప్పగకంపభూప । కాంతామదనా. 17

మ. కరమూలంబులపృష్ఠపార్శ్వములగ । కుస్తానముల్ పొల్చుద
త్కరమధ్యంబునగోడపీఠమమరుఁ । తత్క్రోడపీఠోదరాం
తరమధ్యంబునహృత్తంబువెలయుం । తన్నాభిమధ్యంబునన్
గరమొప్పజఠరంబు పక్కలను జ । క్కన్నాభిమధ్యంబునః .

క. ఉదరంబిరుపక్కియలన్
బదపడుగోష్ఠములుమధ్య । భాగస్థముపై
ఉదరతనాభీమధ్యం
పదమైరోమానివెలయు । సాళువకంపా. 19

క. కరమూలంబులవెనుకం
గరమరుదుగ పార్శ్వయుగము । క్రమమున కుక్షి



స్ఫురణముగుక్షేమూలము
తిరమగుచుంగానకుధరంబు । తేజులకమరున్. 20

ఉ. తిన్ననికుక్షిమూలమున । తేజులరంధ్రియుగంబుక్రిందటన్
బన్ననిరీతినుండునుప । రంధ్రములందు తురంగజాతికిన్
పన్నుగకంఠపార్శ్వముల । పైకొనివన్నెలునిల్పుచుండగా
సన్నుతిజాగ్రుకీతిలక । సాళువకంప నృపాలమన్మథా! 21

మ. హరిరత్నంయిసముత్తమాంగభుజ మ । ధ్యస్థానసంప్రాప్తమై
కర మొప్పాగునుగ్రీవగ్రీవమునకు పై । కంఠంబు కంఠంబుపై
నరిగేశాళిశిరంబుసంధి వెనుకన్ । జన్నొంద కేశాంతముల్
సరసోదారకుమారకంపనృపతీ । చాళుక్యచూడామణీ! 22

క. కేశాంతస్థలములయు
ఖాస్యంబగువహపదంబు । లావహయుగళీ
దేశము గదియగప్పని
దేశముపైగాకసంబు । తెలియునుహరికిన్. 23

క. పరువడిగాకసముకుపై
బరగున్ కకుదంబుతన్ని । బంధముపైఁగో
సరినొప్పుహంసఫలకలు
అరుదుగహంసములవెలికి । సనువుగనుండున్. 24

చ. హరికకుదప్రదేశమున । నంతరమానముమానసస్థలిన్
వరిసరవర్తిపృష్ఠతల । బంధురపృష్ఠతలంబు చెంతనుం
బరగుతికస్తలంబత్రిక । పార్శ్వమునంజఘనంబుబొల్పుగా
నరసుతకీర్తిదాభసుగు । ణాధిపకంపకుమారమన్మథా. 25

క. పదపడిపుచ్ఛచ్ఛన్నము
గుదదేశమునుండునడుము । గుదమధ్యమునన్

గదిసిన శేఫళి వాజికి
పదపడియున్నుభయపార్శ్వ । భాసటయుండున్. 26

సీ. పానలంబుకుక్రింద । భాసిల్లురోహిణి
సంధులగుదముపా । ర్శ్వములయందు
సృక్కిండయుగళంబు । చెలువొందునూరువుల్
వానితోసద్దము । వానిమ్రోల
తగమోహమునగండ । పార్శ్వంబులూరువు
ల్వక్రశుక్తులునిల్చు । వానిమీద
నెదరివక్రశుక్తుల । నిజసుధ్యాహారికిని
రెండువాతంబులై । యుండుఁగొలది
స్థూలమొప్పారు వక్త్రమా । శుక్తులకును
వానిక్రిందటమ. దిర । ద్వయము వెలయు
నాదివివినట్లు మిుందరి । పాదములకు
రాజమదారసౌభళ । రాజకంప. 27

ప్రవాలలక్షణము.

క. కరమూలకకుదములకును
ఖరకుప్పిక జానుదేశ । కూర్పంబులకున్
పరిమితి మూరంగుళములు
పరికింపగ గంపభూప । బంధువిధానా. 28

క. కాలవని గళస్తనుల
పొడవును యంగళము । మొగిదంష్ట్రములన్
చెలువుగ జూడగనొప్పును
తలపంగా నృపసమూహ. । ధరణీనాథా. 29

చ. వినవినసైనతాలుదళ । వీధియునాలుగ యున్నయాచుకున్
బొసగినయంగుళంబులవి । ముప్పదిరెండుగడంగ



లననగు...వర్తికదము । పాటినట్టివై
ఘనలుగరారి సాళువస । మంచితగంప నృపాలధీమణీ. 30

క. పరువడెపప్రపానపద్రము
కరుణాంబుదు కక్షలంబు । కటశంఖములన్
తురగములకు పరిమాణము
లరయనెండంగుళంబు । లాహవభీమా. 31

ఉ. పటువగులోచనంబులును । పద్మదళంబులు సృక్కునాసికా
పుటములు నశ్వపాతములు । పోధ్రగుదంబుక కూదరంబున
చ్చటనగుసంఖ్యయనంబడు । నశ్వజాతికిన్
భటభుజవక్త్రవస్తునమి । తంబులుజూడ బదారునై చనున్. 32

సీ. పదహస్తయుగనాభి । పాయూపయోష్ఠంబు
చతురంగుళంబులు । సప్తులకును
వ్యంజనదంతముల్ । నారంగుళోన్నతు
లట్టహాసవ్యంబు । లశ్వములకు
ద్వాదశాంగుళంబులు । దనరారుహృదయంబు
కుక్షిదేశంబిట్లు । ఘోటములకు
షోలంగనిరువది । యారంగుళంబులు
జత్రుదేశంబొప్పు । సైంధవముకు
తనరరంధ్రోప్రరంధ్రము । లెనిమిదంగు
ళములు పంచాంగుళంబులు । నిలుచునూరు
నేబదంగుళములగుచు । సొబగుమీరు
ఘనతరాధిపచాళుక్య । కంపభూప. 33

సీ. అణుపరిమాణంబును । యంగుళత్రయమును
వనరనల్లెకాడ । హృదయవీధి

అమరంగతద్దేశ । మంగళంబులు రెండు
నొప్పలో చదములు । యొసరునట్లు
అనసంబగుముప్ప । దంగుళంములుయుండు. 34

పద్యము పూర్తిగా లభింపలేదు

చ. కడగిఖురాగ్రిమాదిగను । కాకసదేశముదాక గొల్వగా
పొడవు శతాంబుళంబునయి । పొల్పుగనుత్తరుమైన సత్తిక
వడుమునజూప మధ్యమగు । వాజికిదొంబదియంగుళంబులై
యడయగ నీచయశ్వమున । కంగుళసంఖ్యయొనంబడైచను. 35

చ. హరులప్రిమాణపాళిమొద । లై తగువర్తికగాక చూడనూ
రువదియంగళంబులగు । నెక్కుడమధ్యమునంతకంటె ని
... ... ... ... ... ...
నిట్లరువదియంగుళంబులగు । నయ్యది శ్రేష్ఠముకంసభూవరా. 36

క. పొడవునకు తగిననిడుపును
నిడుపునకు దగినవలము । నేడదిగూడం
గడునొప్పులక్షణంబులు
యడరినయది యశ్వరత్న । మదిగంపనృపా 37

క. వదనంబునకును వర్తిక
సదృశమై యుండవలయు । జఘనంబునకొ
ప్పిదమై వరపురకెనయా
పొదలగవలె హరికికంప । భూపాలమణీ 38

ఇతిః ప్రమాణనిర్ణయః

వ. ఇంక వయోజ్ఞానం బెట్టిదనిన. 39

ప్రమాణలక్షణ మెఱింగించిన పిమ్మట వయఃపరిణామముల జెప్పెదను.



సీ. జన్మమాసంబున । శనియుగమువడము
పొడమిరెండవనెల । పూర్ణమగును
మధ్యమద్వంతయు । గ్రమంబుమూడవనెల
పొడమి నాల్గవనెల । పూర్ణమగును
పారిపక్షపుజోడు । పరగనేనవనెల
పొడమినారవనెల । పూర్ణమగును
తెలుపువేడవనెల । పొలుపారుకిందట
మొదలనుగానెని । మిదవనెలయు
నవదశమాసములును దా । పెదవికింద
మీదిమద్యములు దెలుపు । మీరినయిలు
బదునొకండును పండ్రింట । గోడిగలకు
బారిపక్షము లట్లగు । మారచంద్ర. 40

చ. క్రమమున నొక్కయేడునకు । రంగము శాబసమూహికెల్లదం
తములు సమస్తముల్ ధవళ । తామహిమందవరారుచుండగా
నమరుగషాయవర్ణమున । రెండవయేట...న
త్యమలయశోవిభూషిత స । మస్తదిగంతరకంపభూవరా. 41

తురంగశాబకమునకు నొకయేడు నిండునంతకు దంతంబులన్నియును దోచుటయెగాక యవి తెల్లనైయుండు రెండువత్సరముల కయ్యవి కషాపురంగుగలిగియుండును.

క. మూడవేటను నద్దశన । ములు చతుర్థ
హాయనంబున మధ్యదం । తాంకురములు
పంచమాబ్దంబునను బారి । పక్షయుగము
సొరిదిబడి వచ్చుపిల్లల । కరనయధిప. 43

మూడవయేటను దశనంబులును, నాలవవత్సరమధ్యంబున మధ్యదంతములును అయిదవయేట పారిపక్షములునుదోచు.

క. పదపడియదశయందున
రదనంబులు నాలుగేండ్లు । పర్ధమంబడిగా
గదియును వ్యంజనముతో
మ్మిదియును మూడేసియేళ్ళు । నిదియొక్కొక్కటై. 43

పండ్లుతోఁచినవత్సరముగానక మరినాలుగు వత్సరము గడచ్చిన పిమ్మట వ్యంజనములు ప్రారంభమగును. ఒక్కొక్క వ్యంజనము మూ డేండ్లుచొప్పున తొమ్మిది నడచును.

వ. అదియెట్లనిన కృష్ణవ్యంజనంబును మక్షికావ్యంజనంబును శంఖవ్యంజనంబును లూఖలవ్యంజనంబును చలనవ్యంజనంబునుపతనవ్యంజనంబును...ననందొమ్మిది దెరంగులైయుండు, తరంగమవయోజ్ఞానకారణంబులై యొప్పుతద్వ్యంజనంబులు వేరవేరవివరించి జెప్పెద.

1 కృష్ణవ్యంజనము 2 మక్షికావ్యంజనము 3 శంఖవ్యంజనము 4 నులూఖలవ్యంజనము 5 చలనవ్యంజనము 6 పతనవ్యంజనము అని తొమ్మిదివ్యంజనములుండును. ఒక్కొకటి మూడేండ్లు నడచును.

నవవ్యంజనంబులును జెప్పి యొక్క వ్యంజనరూపంబును వేరు వేర నిరూపింతునని జెప్పుచున్నాడు.

క. తనభాయంకృష్ణవ్యం
జన యారవయేట బుట్టు । నద్దశనయుగం
బున నేడవమధ్యంబున
మొనయుహారిపోరిపక్ష । ముల నెనిమిదియుఁ. 45

కృష్ణవ్యంజన నిరూపణము.

గీ. అశ్వరత్నంబు మునుపళ్ళు । హాయమునడిమి
పళ్ళుతురంగముకడ పతి । పళ్ళుకడను
క్రిమముతో నవమూదివ । ర్షములమూట
హారిణివిలసిల్లు రాయచో । హత్తిమల్ల. 46



హారిణవ్యంజనము.

శా. సద్వంశాదిమమద్యదంతయులు కా చచ్ఛాయపక్షంబులుఁ
చందంబొందనపయఃపరీరసదృశ । చ్ఛాయాసమోపేతమై
పొందుంద్వాదశవత్సరంబు మొదలై । పోలంగశుక్లాభిదం
జెందుంమూఁడు సమంబులై వరుసతో । నైకాకుమారగ్రిణీ. 47

శుక్లాభిదవ్యంజనము.

చ. ఆదిమధ్యావసానదం । తాంకురములు
కదలికాదూర్పిపమైతగ । కాచ మెరయ
పంచదశ మొదలును షోడ । శాబ్దములను
దశనలాంఛనములుగంప । ధరణినాథ. 48

ఉత్సాహ. మక్షికాభిధాన మరయ । మక్షికాసమానకాం
త్యక్షయంబు శంఖసదృశ । మగుచుమెరయుశం
ఖమై లక్షణమున నలూఖలంబు । పరగుబల్లువృత్త
మై లక్షణములు చలనపతన । లక్షణంబులట్లగుఁ 49

మక్షికవ్యంజనము- నులూఖలవ్యంజనము.

శా. పుష్పంబై మహిసత్వసంపదగడుఁ । బొల్పారి తేజోగుణో
త్కృష్టంబై కడుదూరభారవహమై । దీపించుకృష్ణచ్ఛదా
దష్టాభంబుల రూపసంపదకడుఁ । బొల్పారుచుంగుఁ మహా
స్పష్టంబైన తురంగమంబు హారిణాం । స్వారంబుకంపాధిపా. 50

గీ. పాదపాదమూడేళ్ళును నిడు
పాదను నాలవయేట... నెమ్మికటఁ
గడునయిద వేటదృడమగు
గడుకొని వారిబలములను । గంపకుమారా.

వ. వర్ణలక్షణంబుల జెప్పుచున్నాడు.

వివిధవర్ణముల లక్షణముల దెలుపుచున్నాడు.

53. ఈపద్యమునశించినది. రెండుమూడుమాతృకలలో లేదు. ఉన్నదానిలో తప్పులు మిక్కుటముగా నుండుటచేతను అక్షరము లధికముగా లోపించుటచేతను విడువబడినది.

క. అచ్చపుదెలుపును నలుపును
బచ్చయుగడువొప్పుననుచు । బాధింపంగా
నచ్చుపడనాల్గుదెగలై
యిచ్చలుమసఁసుధవర్ణ । మెసగున్ హరికిన్ 54

చిత్రవర్ణమను వర్ణము.

55. ఈపద్యము నశించినది.

గీ. బ్రహ్మమున యక్షశమనవై । శ్రవణశక్రి
సత్వమువలన శుద్ధ । సత్వములగు
సత్వులకు బరికింపగా । సౌఖ్యదములు
రాజవాహిడములు నాథళి । రాజకంప. 56

క. కామక్రోధంబులచే
పామరములదగులమడక । నూడరిదగను
ద్దామసుఖంబులనుచు నభి
రామంబులు నిజముసత్వ । రాజోత్తంసా. 57

శుద్ధసత్వముల నిరూపించుచున్నాడు.

క. మదమోహద్వేషాదుల
మదిలోనూహింపనీక । మహనీయగుణో
స్పదమై రుచిమైయుండెడి
యది దామునిసత్వమైన । హరికంపనృపా. 58

గీ. సంతతమన్మథకేతా
చింతాకృత్తచిత్తవృత్తి । చేవెలయుచున



త్యంతప్రసాదలక్ష్మీ
కాంతగు తనకెపుడు సత్వ । గంధర్వమిలన్. 59

క. నిరుపమతేజోవిభవా
దరక్షున గడునొప్పుమీరుగం । ధర్వముదా
పరిక్షిప్రనింద్రసత్వము
ధరణీరమణీయబాహు । ధరణివరాహా. 60

గీ. మథితరాగమోహ । మాయాప్రసంగమై
కోరలుయామ్యసత్వ । ఘోటకంబు
నాట్యపాటలచేత । నద్వరములమెచ్చు
యక్షసత్వమైన । యశ్వమధిప. 61

వ. ఈయారును సుద్ధసత్వములు-ఇంక మద్యమంబుల జెప్పెద. 62

పైనజెప్పిన యారును సుద్ధసత్వములు. ముందు మధ్యముల జెప్పెను.

గీ. అసురపైశాచప్రేతరా । క్షసభుజంగ
పక్షిసత్వములనదగు । భావములను
ప్రబలనిస్వనములవారు । రాజసమున
మధ్యమంబులు ననగ స । న్నుతికినెక్కు. 63

సీ. సతతకోపంబును । శౌర్యగుణాంబులు
వదలు సత్వంబుదై । తేయవాజి
నశుచిత్వభీతియు । నాహారశక్తియు
చెన్నొందుపైశాచ । సత్వహయము
బహ్వాశయునుదస్వ । భారభావితయును
సత్వహీనయు జిత్వ । సత్వసత్తి
నిద్రాశువునుచూడ । నెరిదిండిపోతును
క్షణసత్వనామంబు । సైంధవంబు

సంతతాశనమైథున । చాపలంబు
...శాక్షుంతసత్యత । రంగమంబు
చాపలంబును దోషంబు । సాధ్వసనము
గలఘణిసత్వవాహంబు । కింపనృపతి. 65

చ. అలసటభీతిజాడ్యమును । నాకటిపెల్లును మీఁదిలావునుఁ
వలవడుచున్న హాహములు । వాసనసత్వములెల్ల వేళలఁ
జలములమీఁద వేడ్కగల । సైంధవరత్నము తుత్స్యసత్వమై
యలజడివిద్రిమానని హ । యంబులు బుస్వాలిశుద్ధసత్వముల్. 65.

వ. ఛాయాలక్షణ మెట్టిదనిన. 66

ఛాయాలక్షణములు తెరంగెఱిఁగించుచున్నాఁడు.

ఆ. ఆసనంబునడుమ । నంబుజభాంధవు
గదిసిమేఘరాజి । గప్పినట్లు
సప్తిమేననున్న । సకలలక్షణములు
చాయగప్పననిరి । సాళువారిక. 67

ఆ. పార్థివియనబరగు.........
వారణమనగ మది । వాయువనగ
.........పైదుదెరంగుల
వేరువేరువిధుల । విస్తరింతు. 68

పాదభాగములు నశించినవి. అర్థము ద్యోతకమగుట లేదు.

మ. వివిధంబైన విశేషవర్ణములచే । విఖ్యాతమై కోమల
త్వవిభాతిం దనరారుకన్నులకును । త్సాహంబు సంధింపరూ
పవిశేషంబువహించి నిశ్చలగతిఁ । భావ్యక్తమైయొప్పు
పార్థివకచ్ఛాయహయంబుమేలు జయ శ్రీ । దానాంశకంపాధిపా.

ఉ. తోయజమిత్రనూత్నరుచి । తోఁదులతూఁగుపద్మరాగర
త్నాయితకాంతితోఁగలయ । నాడియలంతుకడినొప్పుగాం



గేయపుకన్న నవ్వికడు । గెంపువహించి వెలుంగుచూడనా
గేయవిశిష్టమై ప.రికి । గీర్తివధూవరగంపభూవరా. 70

ఉ. సారపునీలమేఘములు । చాయలచాయలఁబోవనాడియం
భోరుహకోమలద్యుతికి । బొమ్మలుపెట్టి పరిసన్నమైనకూ
ర్పారుచిరప్రభావముల । బోరజయించి మనోహరాకృతిం
వారణయొప్ప మీఱునది । వాజులకెల్లగుమార మన్మథా. 71

క ఈయెడచపలత్వమునను
బాయకవర్తిల్లుపురుష । భావమునైజం
బైయుండు ఘోటకమునకు
రాయడికడునింద్యమగుచు । దగకీర్తినిధీ. 72

క. నాభళియల్పంబై గగ
నాచ్ఛాయసనాథమైన । చంచత్కలనా
వైభవము చొప్పుగలయది
యబ్బంగి తురంగములకు । నాయంబరయఁ. 73

క. రేపును పశమటిజామున
నేపుననుదరమున దృష్టి । మెయిననువేళం
రూపుగ మెయిగరచిన హరి
యాపోవగ జాయజూడ । నగుకంపనృపా. 74

ఆ. చక్కగాకనున్న । సొష్టంబుగలరీతి
వక్రమైనమొగ్గ । వడలకున్న
వాలవిషయమైన । వదలకసంకీర్ణ
గతులకీకుహరికి । గంపభూప. 75

శుద్ధగతికి.

చ. శరభమురీతిపెద్దపులి । చాడ్పునగోవృషభంబుజాతిగే
శరివలెరాజహంస వరుసంగతి నుష్ట్రమురీతి మత్తకుం

జరమున భాతి వానరము । జాడమయూరములాగు వర్ణమనో
హరగతినొప్పు తేజి విజయప్రదమౌ భళి కంపభూవరా. 76

గంధలక్షణము.

శరభము వలెను పెద్దపులివలెను ఆవు యెద్దు సింహముల వలెను రాజహంసవలెను ఒంటెవలెను ఏనుగవలెను కోతివలెను నెమలివలెను మనోహరరూపము కలదై యుండు గుర్రము విజయప్రదము.

ఉ. ఆననభాగమందు నయ।నాబ్జయుగంబున నాసికంబునన్
వీనులమేనిపై జెమట । నీళ్ళను మూత్రపురీషజాతియున్
రేనియనాఖ్యదుర్గంధము। దేభమదాంబితపుష్పగంధముల్
పూనినదానిసౌఖ్యమగు । భూస్థలినా భళికంపభూవరా. 77

ముఖంబునను నేత్రములయందును ముక్కునను వీనులందునను శరీరమునందునను పుట్టిన చెమటనీళును.

ఆ. మత్స్యమధికకూర్మి । మామగశలభోరు
ఖరవరాహశునక । గంధమైన
హరులు చుట్టలు...... । యనయంగనౌభళి
ప్రభునితన యకంప । రాజతిలక. 78

మూడవపాదంబున గొంతభాగమున నమునర్థస్ఫురింపజేయు క్రియాపదము పోవుటచే యర్థముదోపదు.

శా. వేణుక్రౌంచ మృదంగదుంధిభిలస।ద్దేవేంద్రనాగోల్లస
ద్వీణావారిదమంజునాదములకుం।బ్రియ్యంబులై యొప్ప
నిక్వాణంబుల్గలవాజి యిచ్చుపతికి । కళ్యాణముల్ కంపనా
క్షోణీపాలక సుప్రతాపశుభముల్ । స్తోత్రైకపాత్రంబులన్. 79

వేణువు క్రౌంచము మృదంగము దుందుభిస్వర్గలోకసంబంధికమైన వీణ మేఘము మున్నగువానియొక్క సుశబ్దములననుకరించురవముగల తురంగము యజమానునకు సకలకల్యాణముల నొసంగును.



ఆ. * * * *
* * * *
జూడసూరపంది । జాతినినుట్రింబు
క్షుణిరవముసేయ । కాంతిచెరుచు. 80

పుండ్రిలక్షణము.

నశించినది. ఊరపందివలెను ఉష్ట్రము-(ఒంటె) వలెను ధ్వనిచేయుగుర్రము యజమానిని ప్రతిభ జెరుచును.

చ. ఉడుగకకర్తకుంమిగుల । నొప్పవిడంబుతురంగమంబు బో
ల్లైడతెగియున్న ప్రోవుకడ । కెక్కకయుండిన మోణకర్ణమై
నిడుపకయున్న కొర్రెవలె । ప్రక్కనయున్నిక జంపుభావమౌ
పొడమినభావశృంఖలల । వోలినచిత్రపు రూపుదాల్చినన్. 81

సు. చెలువంబై యలశంఖుచక్ర కలశ । శ్రీవత్సఖండేందు ఖ
డ్గలతాష్టాపదవేది కాంకుశపతా । కావజ్రకూర్మిగదా
కలితాదర్పణతారసీరజ శుభా।కారంబులై యొప్పవా
జిలతాస్థలినున్న బొల్లుపతికిన్ । చేకూర్చు నిష్టార్థముల్. 83

క. స్వస్తరుణీవిలసనస
త్కస్తూరీవల్లికా వికాసగ్రథిత
ప్రస్తారసూత్నస్తబక
గ్రస్తాహితవీరయోధ । ఘంటానాథా. 84

క. త్యంకారపూర్ణనిష్ఠుర
హుంకారవిదారితోధి । దోర్వీర్యధను
ష్టంకారనిజశత్రుకులా
లంకృతపదపీఠయోధ। శప్రభేతనయా. 85

అశ్వాసాంత పద్యములు గద్యము.

హయలక్షణవిలాసము.

శ్రీరస్తు.

# అశ్వలక్షణసారము.

## చతుర్థాంకురము.

శ్రీవక్షస్థలభువన
స్థితజఠర నిరూపమాన । శ్రితహృదయాబ్జా
సతతదయాంబుధియాదవ
క్షితిపతిసంపాధినాథ । చిరకీర్తినిధీ. 1

కృతిపతిసంబోధన.

క. చతురత హయములయెడల
ద్భుతరత నిరాప్తముహా । దోషంబుల్ స
న్నుత గుణుతన్నామ
స్థితియునుతత్ఫలంబు తెలియ । జెప్పెదవరుసన్. 2

హయములయందుగల వివిధదోషములను నిరూపించెదనని గ్రంథకారుఁడు కృతిపతికి జెప్పుచున్నాడు.

వ. అవియెవ్వియనిన విషమ విపులవిషమశుక్తిదంతులును కరాళరూఢకలితదంతులును వికారసారమేయసూకర బిడాల దంతులును దంతార్గళంబులును యిందిమద్దికను జ్ఞానకార సదయావర్తులును చిత్రరోమతుషారాదులును- యేకాండ త్రిముష్కులును మర్కటనూర్జాల యేకపింగళియు జటామిశ్రి సీమంరస్తాలు- జివ్హాసృక్వ



ధరపోత్రిధమోహానంబును దీప్తపుచ్ఛంబును దీప్తపుచ్ఛంబులును తిసునీల గ్రీవనపుంసకులు- ప్రేతోపనీతగంధంబులును అవఖుండంబులును రసాలమార్జాలపాదులును దగ్ధచమోపనీతబంధులును కందుకనేత్రిలలాటలిప్తజిహ్వావేములును గరళంబువీకేశరులును హస్తవ్యస్థివంశ భంగులును క్షీణవాలంబులతోడంరాశి జనించినవియును దివాజాతంబును అమలయు పుట్టినవియును పెక్కుకగర్భంబు ననేకవారంబున జన్మించినవియునుమహాదోషంబులయ్యె తల్లక్షణంబులు తత్ఫలంబులు వివరించెద. అందు దంతదోషంబులెట్టివనిన.

విషమశుక్తిదంతలును కరాళిరూఢకలిత దంతులును కుక్కపందిపిల్లి మున్నగు వికారజంతువుల బోలినపండ్లు కలవియును.

సీ. సులవులైవందిజ్ఞ । జొంపల నడగొరికిన
పనదప్పియెడపండ్ల । పగిచినున్న
లెక్కకుదరిగిన । యెక్కువైయున్నను
చిప్పలబాగున । వొప్పకున్న
మొదళ్ళవేరొండు । మొలచినవిలిగిన
పదివచ్చిపంతనే । వమునబడిన
సారమేయబిడాల । చజలదంతంబుల
కెనయైనబాగున । మొనసియున్న
యట్టిపండ్లున్నవాజుల । కట్టరాదు
భవ్యచారిత్రసలలిత । పద్మనేత్రి
శత్రునిర్భరరాయ వేశ్యాభుజంగ
రాజకులదీపమోభవ । రాజకంప.

లెక్కింపగా తక్కువయైయున్నను ఎక్కువయైయున్నను చిప్పలవలె నుండకున్నను దంతముల మొదళ్ళను యింకొకదంతము మొల

చినను దిరిగినను కుక్క పిల్లియున్నగు వానిదంతములవలె నున్నయు యాగుర్రములను శాలలయందు గట్టరాదు.

క. పరికింప నల్లపండ్లకు
హరినామంబసిత దంతి। నరుదగ గేవా
స్ఫురదురు నానానంప
ధ్వరవిఘటనకారిగాన । వలదదినిలుపగ. 5

గీ. పంక్తిచక్కగాక । పండ్లలోనికి వెలికి
పెరిగియున్నయదియు । విషమదంతి
నిలుపజనదుదాని । నిలిపినయాగదా
పుత్రశోకవహ్ని । పొగలజేయు. 6

పండ్లవరుస చక్కగానుండక పండ్లలోనికి పోయినట్లుగాని వెలికివచ్చినట్లుగాని ముందునకు వెనుకకు బోయినదానిని విషమదంతి యందురు విషమదంతి విషమదంతి సమముగు దంతములులేనిది. అట్టిగుర్రము నిలిపినవానికి పుత్రశోకము కలుగును.

గీ. కరునకదంతియనగ । సొరిదిగాజిప్పలు
పెట్టినట్టిపండ్లు । పెరిగియున్న
హయమునామధేయ । మధిపతినాకవి
నీరువట్టుచేత । నెరుగుపరచు.

గీ. మిత్రభయముసకల । శత్రువృద్ధియుజేయు
హీనదంతము కుదమైనవాజి
నీయధికదంతియైన । యావాజిప్రజలతో
విభునినను చు జముని । వీడుచూడ. 8

తక్కువపండ్లు కలిగినహయము మిత్రులవలన భయమును శత్రువులవలన పీడయు నెక్కువ జేయును ఎక్కువపండ్లు కలిగినతురంగము ప్రభువును యాతనిప్రజలను యమునిచూచుటకై పంపును.



[illegible]హాడనుత్తవా । ధరములలోనొక్క
యెడనాడిపొడనైన । యదికరాళి
[illegible]నుమృద్వి[illegible]ం । కుశపంక్తిరీతిదం
తాలుచెప్పడిన క।రాళిదంతి
[illegible]పాటినెడవెట్ట । పండ్లుశివచ్చిన
హయమునామంబు దం।తాగ్రళంబు
[illegible]నిన్నియునువచ్చి । బలువైనయున్నచో
మొసలిపండ్లున్నది । మూఢదంతి
అ[illegible]హయములు తమకుల।మెల్లనణచి
[illegible]లగదలని పగరతో । బరచియలచు
పుప్పిపండ్లును నల్లని ।పుప్పిపండ్లు
గు వాజులు తగవెందు । కంపభూప. 9

ఉ. అరయంగా హరియుండయుగ్మము దా।నై దేండ్లునుందోపపెం
దొరగింగాంచి రతిక్రియా కలనకు । ద్యోగింపకున్నని న
త్తురగంబెన్నగ నింద్రియవృద్ధియదిబా । దుష్టాత్మమైకర్తని
ర్జరశోకంబున కన్పుపుచ్చుత నవం।శంబుం సహాయంబుగన్. 10

సీ. ఏకముష్కంబుల । ధీసుపతిత్తూని
కాలునిపురికి వే।గంబయనుచు
వివిధవర్ణాదులు । వివిధాంధు[illegible]నుపతి
పుత్రులనెల్ల దా।పొలియజేయు
లలితరోమ లక్షితాం।కులు నిజనాధుని
కౌతుకశ్రీనేల । గలియుజేయు
మూర్ణాలముష్కంబు । మర్కటాండులు తన
జనపాలునకు పలా।యనము దెచ్చు
జాతముష్కతురంగంబు । జాతవేదు
కాహుతిగజేయు తనునేలు । నతనియిల్లు

కూర్మితోనండ యుగ్మంబు । గలుగకున్న
హరులగట్టంగజనదు మోహానమురారీ. 11

చ. అరయఁగ నేకపింగళి హయంబు నిజాధిపు ప్రాణహింసకున్
ద్దురగతి యుద్ధభూమి నతిదుర్దమశత్రు నృపాల సాయకో
త్కరవరమంబు ఛేదమునుపు । గావున నత్తురగంబు నెందునన్
బురమున నుండ నీజనదు । పోడిమి శోమన గోరువారికిన్. 12

చ. పరగఁగ కేశవాలమున । బాసిజనించిన దుష్టవాజినిన్
వరముగ నేలువానినన । పత్యునిజేయుకణంగి చూడగా
శిరమున పొద్దకోశమున । చెన్నగు శ్వేత రోమజాతురుల్
కరముశితంబులైన తురగంబులు రాజులగూల్చునాజులన్. 13

తురంగవృత్తము. కృష్ణవాలహయము చాలకీడు యుద్ధభూమిలో
ద్రిప్పిదిరనరులబుంచి తెగు నధీశుతోడ దా
కృష్ణవర్త్మయడరి యుగ్రకీల లెనగనేర్చి యా
ముష్కతానిరూఢిదక్కి యుక్కడంబు చాడ్పునన్.

గీ. హయముకృష్ణజిహ్వ । యాజిరంగంబున
కరుగఁజేయువిభుని । యధికయశము
ననుమడెలిపి తజ్ఞులగువారు నిల్పర
వ్వాజినెందు కంప । వసుమతీశ. 15

నల్లనగు నాలుకగల తురంగము సమరమందు యజమానుని యొక్క పూర్వయశము నశింపజేయునని హయలక్షణవేత్తలు దానిని గొన నొల్లరు.

గీ. అరయ యేకవర్ణ । మై మేను మెరయంగ
వాలశిరము వొందు । వన్నెలైన
ఘోటకంబు కడగి । ఘోరాజిలోపల
కర్తపేర్తపురికి । కాను కిచ్చు.



తురంగవృత్తం. ప్రాప్తనిర్మలైక । వర్ణమై వెలుగుచున్న
యానత్తి యుగ్రనాల మొక్క । చాయమై తనర్చిన
దీప్తపుచ్ఛమది యధీశుని కౌతుకాదివిన్
శప్తజిహ్వగాన నిలుప । జనదు కంపభూవరా. 17

మచ్చకయొంత లేక శశి । మండలిమీద వినీలరోచులున్
విస్ఫురితమై విపిలమణి । నిచ్చినచాడ్పున తెల్లనైనతో
మసగిన మేనునం వెనను । మస్తకమందున రారుచుండ గా
త్రిసరియనంగదా బరగ । ధీశ్వర సర్వధనాపహారియై. 13

క. పుగాత్రుఁడనగ దగునిల
సుగ్రీవుని గళముబోలు గళము । గలదది యలనీ
లగ్రీవనుహయము
త్యగ్రింబైపతి ధనంబు । యశమున రాచున్. 19

గీ. మూడు కాళ్లను కడగిన । ముసలియగును
వెలయ నొక కాలుకడగిన । విషమపాది
అదియు నదియును చాలదో । పాపహములు
అవిశతలమున తిలకంబు । కలుగకున్న. 20

ముసలినిగూర్చి వెనుకటి యాశ్వాసములలో జెప్పినది చాలక మరల చెప్పుచున్నాడు. అవిశభాగమున తిలకమున్నదానిని ఉద్యమ పక్షుపువాజిగా నెన్నవచ్చును.

గీ. పెక్కువన్నెల పులిభంగి । బేర్చియున్న
అశ్వనామంబు పరికింప । నవఘటంబు
కణగి యావాజినేలక । పుడమియెల్ల
వెడల నడపింపవలయు భూ । విభునికధిప. 21

పెద్దపులివలె మూడునాలుగు వర్ణములుగలిగిన తురంగమును నవఘటంబు అందురు. అట్టితురగంబును నిముషమైనను నిలువక వెడల గొట్టవలయును.

క. కరరూపశ్వరవర్ణో
త్కరములలో నొకటి యయిన । త
ఖర సారమస్తు రంగము
అరయం గాపుత్రమిత్ర । హానిం జే

గీ. గాత్రభంబు రీతి । ఘనవర్ణగౌరాళి
యేహయంబు పెట్ట । నెసగునట్టి
హయము గౌరవవృష్టి । యదియు
ఛిత్రపదులు పతుల । శిరులనణచు.

గీ. శిరముపుచ్ఛ మూలంబు । వరుసజ
దగ్ధచర్మోప మానగం । ధంబులైన
వాజితలపోయ కెక్కుడు । వానియి
యనల శిఖలకు నాహార । మగుచునుండు. 24

శిరముతోకయును కాలినచర్మముల వాసనగలిగిన నాగురమును నిలుపజనదు. ఎవనియింట నాగుర్రముండునో వాన యిల్లు యగ్నిహోత్రున కాహుతియగును.

చ. కవలనుచుం హయంబులు తగం జనియించిన వాని యిల్లు దా
న... ... ... ... ... ... ... ... ... వా
చవిగొన గాన తక్కిన వి । చారము సేయక దేవతా
దివిజుల కిచ్చు టొప్పునని । ధీరులు చెప్పిరి శాస్త్రసమ్మతిన్. 25

గుర్రమునకొకసారి రెండుపిల్లలుపుట్టిన తక్షణమ యాగుర్రమును పిల్లలతోగూడ దేవతలకుగాని బ్రాహ్మణులకుగాని యివ్వదగును. కాని నిలుపరాదు.

END OF
TITLE